మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

ఆదివారం 24 నవంబరు 2024 పేజీలు 8

# దివ్యాంగుల క్రీడా పోటీలను ప్రారంభించిన కలెక్టర్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** దివ్యాంగులను ఎవరు చిన్నచూపు చూడవద్దని, దివ్యాంగులు ఆందోళన చెందకుండా ముందుకు సాగుతూ అన్ని రంగాల్లో రాణించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని మినీ స్టేడియంలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా నిర్వహించిన జిల్లా స్థాయి క్రీడోత్సవాలను జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అవయవాలు పని చేయడం లేదని ఆవేదన

మిగతా 2లో

# అన్ని వర్గాల సేవలో ఆనందం



- అభివృద్ధితోపాటు కార్యకర్తల బాగోగులు
- అవినీతిని సహించేది లేదు
- మండల స్థాయిలో కార్యకర్తల సమావేశాలు
- ఎమ్మెల్యే డా.రాజేష్ రెడ్డి

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తుంది. డాక్టర్‌గా ప్రొఫెసర్‌గా కేవలం ఒక సెక్టారుకే పరిమితమై రాజకీయాలకు కొత్తగా ఎంట్రీ ఇచ్చిన యువకుడు ఉత్సాహవంతుడు అయిన నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యేడాక్టర్‌కూచకుళ్ల రాజేష్‌రెడ్డి ఏడాది పాలనపై అనుభవం ఎలా ఉంది? ఏడాది ఎమ్మెల్యేగా ఇచ్చిన వాగ్దానాలు ఏంటి, ఏమేరకు నెరవేర్చారు. చేసింది ఎంత ? చేయాల్సింది ఇంకెంత ? కార్యక ర్తలకు ఎమ్మెల్యేపైనా, ఎమ్మెల్యేకు కార్యకర్తలపైనా ఉన్న సంతృప్తి అసంతృప్తి, అభిప్రాయాలు ఎలా ఉన్నాయి. మున్ముందు ఎలాంటి వ్యూహంతో ముందుకు సాగుతున్నా రన్న విషయంలో సూర్య ప్రతినిధి ముఖాముఖి

**ప్రశ్న :** ఏడాది ఎమ్మెల్యే పదవి ఎలా ఉంది?

**జ :** ప్రజలు ఇచ్చిన అవకా శాన్ని వినియోగించు కుని ప్రజలకు సేవ చేసేందుకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు సేవా భావంతో ముందుకు వెల్లడం సంతృప్తిగా ఉంది.

**ప్రశ్న :** డాక్టర్, ప్రొఫెసర్ ,ఎమ్మెల్యే ఏది బెటర్?

జ: ఒక డాక్టర్‌గా కొంతమేరకే సేవ చేయగల్గుతాం, ప్రొఫసర్‌గా విద్యాబోధనకే పరిమితం ఎమ్మెల్యేగా అన్ని వర్గాలకు అన్ని రకాల సేవలు అందించేదుకు చక్కని అవకాశంగా ఉంది.



**ప్రశ్న :** ఎమ్మెల్యేగా ఏడాది కావస్తుంది పాలనపై పట్టు ఏర్పడిందా కనీసం అవగాహన ఐనా తెచ్చుకోగలిగారా?

**జ :** నాకు రాజకీయాలు కొత్త కావడంతో కొంత స్ట్రగుల్ సహజం .ఐతే నా తండ్రి సీనియర్‌రాజకీయవేత్త కావడంతో పెద్దగా ఇబ్బందిగా లేదు. పాలన పై అవగాహన కల్గింది. ప్రజా క్షేత్రంలో మరికొంత నేర్చుకోవాల్సి ఉంది.

**ప్రశ్న :** ఎన్నికల సందర్భంగా చేసిన వాగ్దానాలను ఏమేరకు అమలు చేయగలిగారు?

**జ :** ఎన్నికల్లో ప్రభుత్వ పరంగా ఇచ్చిన హామీలు చాలా వరకు నెరవేరాయి. ఇక నియోజకవర్గానికి సంబందించి రోడ్లు నీరు బడులకు సంబందిచివన మౌళిక వసతుల కల్పనకు సంబందించి డెబ్బైశాతం పైగా పూర్తి చేయడం జరిగింది. నాగర్‌కర్నూల్ పట్టణంలో దాదాపు ఏడు కిలో మీటర్ల మేరకు రోడ్లు ఎలాంటి పరిపాలనా మంజూరు లేకుండా ఫైనాన్సియల్ మంజూరు లేకుండా పనులు ప్రారంభించి తవ్వి అర్థాంతరంగా గత పాలకులు వదిలి వేశారు.

మిగతా 2లో

## సాయి రెడ్డి మృతి పై
# సమగ్ర విచారణ జరపాలి
### - మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి చిత్తశుద్ధి ఉంటే కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ సాయి రెడ్డి మృతిపై సమగ్ర విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ డిమాండ్ చేశారు. కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని వంగూరు మండలం కొండారెడ్డిపల్లి మాజీ సర్పంచ్ సాయిరెడ్డి మృతి చెందారు, విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ శనివారం కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకొని సాయి రెడ్డి పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి మనోధైర్యం కల్పించారు, అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ సీనియర్ నాయకులు సాయి రెడ్డి మృతి చాలా బాధాకరమని కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు, రెండుసార్లు సర్పంచ్ గా గ్రామానికి అనేక సేవలందించారని కొనియాడారు, సాయి రెడ్డి మృతి తన ఇంటి సమస్య ఒక్కటే అని, ఇంటికి దారి మూసి వేయడంతో మనస్థాపానికి గురై సీఎం పై సూసైడ్ నోట్ రాసి మృతి చెందినట్లు

మిగతా 2లో

# గత ప్రభుత్వం విద్య వ్యవస్థను గాలికి వదిలేసింది

- ఈనెల 30న డైట్ కళాశాల భవనానికి శంకుస్థాపన
- బిఇడి కళాశాలలో వసతులు లేమి స్పష్టంగా కనిపిస్తుంది
- ఎమ్మెల్యే యన్నం శ్రీనివాసరెడ్డి



**పాలమూరు మేజర్ న్యూస్:** గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థ ను పూర్తిగా నిర్వీర్యం చేసిందని, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. శనివారం మహబూబ్‌నగర్ పట్టణంలోని డైట్,బిఇడి కళాశాలలను సందర్శించి వసతులను పరిశీలించారు. బిఇడి చదివే విద్యార్థులు తాగునీరు లేదని, టాయిలెట్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం అని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వెంటనే విద్యార్థులకు టాయిలెట్లు ఏర్పాటు చేస్తామని చెప్పారు.అక్కడే ఉన్న కాంట్రాక్టర్‌ని పిలిచి వెంటనే విద్యార్థులకు టాయిలెట్లు ఏర్పాటుచేయాలని ఆదేశించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల క్రితం జిల్లా కేంద్రంలో నెలకొల్పిన డైట్ కళాశాల ఉమ్మడి రాష్ట్రంలో నే అత్యున్నతమైన కళాశాలగా పేరు తెచ్చుకుందన్నారు. భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయని ఈ నెల 30 వ తేదీ నూతన భవనానికి శంకుస్థాపన చేస్తున్నట్లు ఆయన తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ గత దశాబ్ద కాలంలో విద్యావ్యవస్థ వైపు తిరిగి చూడలేదని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం విద్య వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధిలో ముందుకు

మిగతా 2లో

# పాలనలో ఎస్పీ మార్క్...



- నేరాలు అదుపులో... అక్రమ దందాలకు అడ్డుకట్ట
- ప్రజా ఫిర్యాదులకు అధిక ప్రాధాన్యత... తరచుగా పోలీస్ స్టేషన్ల తనిఖీలు
- కార్డెన్ సెర్చ్‌తో ప్రత్యేక తనిఖీలు నేరాలు చట్టాల పట్ల సామాన్యులకు కౌన్సిలింగ్
- విద్యార్థి. యువత చెడు మార్గం వైపు వెళ్లకుండా ప్రత్యేక అవగాహన సదస్సులు
- వనపర్తి ఎస్పీ రావుల గిరిధర్ పై" సూర్య "ప్రత్యేక కథనం

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా ఎస్పీగా రావుల గిరిధర్ బాధ్యతలు చేపట్టిన గత కొద్దికాలంలోనే పాలనపై పట్టు సాధించారని చెప్పవచ్చు.. నిత్యం ప్రజల సమస్యలను తెలుసుకుంటూ నేరాలను అదుపులోకి తీసుకురావడంతోపాటు అక్రమ దందాలకు అడ్డుకట్ట వేశారు.. జిల్లాలో కోడి పందెం స్థావరాలపై దాడులు చేయడంతో పాటు అక్రమ ఇసుక రవాణా. రేషన్ దందా పై ఎస్పీ ఉక్కు పాదం మోపారు... ముఖ్యంగా విద్యార్థి యువత చెడు మార్గం వైపు వెళ్లకుండా పాఠశాలలు కళాశాలలో ప్రత్యేక సమావేశాలు నిర్వహించి విద్యార్థి యువతకు కౌన్సెలింగ్ ఇస్తున్నారు.. చదువుకోవడం వల్ల భవిష్యత్తులో కలిగే ప్రయోజనంతో పాటు తల్లిదండ్రుల ఆశయ సాధనకు పిల్లలు కృషి చేయాలని సూచిస్తున్నారు.. చదువులోనే అన్నీ ఉన్నాయని ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడల్లో రాణించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని తన కౌన్సిలింగ్ లో విద్యార్థులకు సూచిస్తున్నారు.. గంజాయి మద్యం అమ్మకాలపై అక్రమ రవాణాపై నిఘా వర్గాలతో ప్రత్యేక టీమ్ లు ఏర్పాటుచేసి ప్రతి కదలికను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు తెలుస్తుంది.. అమ్మాయిల పట్ల అసభ్యంగా ప్రవర్తించినా. యువ్ టీజింగ్ పై ప్రత్యేక అవగాహన కల్పిస్తున్నారు .ఇటీవల కాలంలో ఎస్పీ పాఠశాలలు కళాశాలల దగ్గరకు వెళ్లి పోలీస్ సిబ్బందితో పాల్గొని ఇటీవల దేశంలో రాష్ట్రంలో చోటు చేసుకున్న సంఘటనలను వివరిస్తూ పోలీస్ చట్టాలు వాటి శిక్షలపై విద్యార్థి యువతకు పలు అవగాహన కల్పిస్తున్నారు ప్రతి సోమవారం ఎస్పీ గ్రీవెన్స్ కు వచ్చే ఫిర్యాదులపై ప్రత్యేకంగా ఆరాతిస్తూ జిల్లా లోని ఆయా పోలీస్ స్టేషన్లో లో ప్రజలకు అందుతున్న సేవలపై ప్రత్యేకంగా తెలుసుకుం టున్నారు .ప్రజల్లో పోలీస్ గా కాకుండా వారిలో ఒకరిగా కలిసి పోవడం వల్ల సామాన్యులు





మిగతా 2లో

## గత ప్రభుత్వం విద్య వ్యవస్థను గాలికి వదిలేసింది

(మొదటిపేజీ తరువాయి)

పోతున్నామన్నారు. పాఠశాల, కళాశాలలో, అధ్యాపకులు కనీస వసతులు కల్పించే బాధ్యత తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డైట్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మహ్మద్ మెరజుల్లా ఖాన్, బిఇడి కళాశాల ప్రిన్సిపాల్ గోవింద రాజు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, కౌన్సిలర్ తిరుమల వెంకటేష్, జిల్లా మత్స్యకారుల సంఘం అధ్యక్షులు గంజి ఆంజనేయులు, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేంధర్, ఫయాస్ ,గుండా మనోహర్, ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

## దివ్యాంగుల క్రీడా పోటీలను ప్రారంభించిన కలెక్టర్

(మొదటిపేజీ తరువాయి)

చెందకుండా క్రీడలలో, ఉద్యోగ రంగాలలో దివ్యాంగులు రాణించాలని ఆమె కోరారు. దివ్యాంగులలోనూ ప్రతిభ కలిగిన క్రీడాకారులు ఉన్నారని ఆమె తెలిపారు. పోటీలలో పాల్గొనడానికి వచ్చిన వికలాంగులతో కలెక్టర్ కాసేపు మాట్లాడి వారిలో ఉత్సాహాన్ని నింపి ప్రోత్సహించారు. కాగా దివ్యాంగులలోని వివిధ రకాల వికలత్వం వారీగా జూనియర్, సీనియర్స్, బాయ్స్, గర్ల్స్ విభాగాలలో షాట్ పుట్, రన్నింగ్, చెస్, క్యారం పోటీలను నిర్వహించగా జిల్లా నలుమూలల నుంచి దాదాపు వంద మంది దివ్యాంగులు వారి వారి సహాయకుల వెంబడి వచ్చి క్రీడా పోటీల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొని ప్రతిభ చాటారు. అయితే ఈ క్రీడా పోటీలలో గెలుపొందిన విజేతలకు డిసెంబర్ 3 న అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం రోజున జిల్లా కేంద్రానికి సమీపంలోని వృత్తి నైపుణ్య అభివృద్ధి కేంద్రంలో బహుమతులను అందజేయడం జరుగుతుందని జిల్లా మహిళా అభివృద్ధి, శిశు, దివ్యాంగుల సంక్షేమ అధికారి జయ తెలిపారు. ఈ కార్యక్రమంలో డి. వై. ఎస్. ఓ. వెంకటేష్, డి.పి.ఆర్.ఓ. రషీద్, సిడిపిఓ వెంకటమ్మ, వ్యాయామ ఉపాధ్యాయులు, డిడబ్ల్యుఓ కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది, ఐ.సి.పీ.ఎస్ బృందం, దివ్యాంగులు పాల్గొన్నారు.

## సమగ్ర విచారణ జరపాలి

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు, సీఎం కుటుంబ సభ్యులు పెట్టిన ఇబ్బందులకు సాయిరెడ్డి ఎంతో మనోవేదనకు గురయ్యారని పేర్కొన్నారు, పాలకులు ఎవరైనా చట్టాలు సమానంగా ఉంటాయని గుర్తు చేశారు, బిఆర్ఎస్ నాయకులపై అనవసర విమర్శలు చేయడం మానుకొని సాయి రెడ్డి మృతి పై విచారణ జరిపి చిత్తశుద్ధి నిరూపించుకోవాలన్నారు, మాజీ ఎమ్మెల్యే వెంట మున్సిపల్ చైర్మన్ సత్యం, నాయకులు సూర్య ప్రకాష్ రావు, గోవర్ధన్, మనోహర్ రెడ్డి, శ్రీధర్, మేకల శ్రీనివాసులు, డొక్కలింగం, వట్టపు కిషోర్, రాజు, తదితరులు ఉన్నారు.

## వైభవంగా లక్ష పుష్పార్చన



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలో వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం లో పవిత్రమైన కార్తీకమాసం రోజున బిలకంటి శ్రీలత శ్రీనివాస్ దంపతులచే ఆర్యవైశ్య మహిళలతో మల్లే, గులాబీ, చామంతి, తామర పూలు, వివిధ రకాల పూలతో.అమ్మవారికి సామూహిక లక్ష పుష్పార్చన అనంతరం ఆలంపల్లి శ్రీదేవి నాగరాజు దంపతులచే పల్లకి సేవ రథోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ కొత్త శ్రీనివాస్ గుప్త, మనసని వెంకటేష్ , భాస్కర్ ఆర్యవైశ్య మహిళా సంఘం సరళ, సుజాత, శిరీష, జిల్లా మహిళ విభాగం అద్యక్షురాలు మీరా బాయి, కొత్త విజయలక్ష్మి, బొరిసెట్టి పద్మ,ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## పాలనలో ఎస్పీ మార్క్...

(మొదటిపేజీ తరువాయి)

నేరు గా ఎస్పీని కలిసి వారి సమస్య లను చెప్పుకునేందుకు వీలు కల్పిస్తున్నారు పోలీస్ స్టేషన్ల పనికి సమయంలో ఎస్పీ గ్రీవెన్స్కు వచ్చిన ఫిర్యాదులపై ఎస్ఐ ల తో ప్రత్యేకంగా చర్చించడం వల్ల క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యలకు పరిష్కార మార్గాలు త్వరగా లభిస్తున్నాయి.. శనివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని బుడగ జంగాల కాలనీ మరియు జర్నలిస్టు కాలనీలో చేపట్టిన కార్డెన్ సర్చ్ మంచి ఫలితాలను ఇచ్చింది ఉదయం 5 గంటల నుండి ఆయా కాలనీలో కార్డెన్ సర్చ్ చేపట్టడం వల్ల అనుమానాస్పద వ్యక్తులను గుర్తించే విధంగా పెద్ద ఎత్తున కార్డెన్ సర్చ్ నిర్వహించడం మంచి ఫలితాలను ఇచ్చింది .. ప్రజలు ఎక్కడైనా ఇబ్బందులు ఎదుర్కొంటే 100 కు డయల్ చేసి పోలీస్ సేవలను ఉపయోగించుకోవాలని ఎస్పీ సూచిస్తున్నారు.. నేరాలు చేయడం వల్ల కేసులు నమోదు కావడంతో పాటు జైలు జీవితాన్ని గడపడం వల్ల కుటుంబాలకు దూరంగా ఉండే పరిస్థితి ఉంటుందని ప్రతి ఒక్కరు మద్యం సేవించి వాహనాలు నడపవద్దని అలాగే నంబర్ ప్లేట్లు లేని వాహనాలు కనిపిస్తే సీజ్ చేయనున్నట్లు పోలీసులకు ఇప్పటికే ఆదేశాలు జారీ చేశారు.. అసాంఘిక శక్తుల పట్ల ప్రత్యేక నిఘా ఉంటుందని ఎస్పి పేర్కొన్నారు.. శనివారం నిర్వహించిన కార్డెన్ సర్చ్ లో రెండు కార్లు మూడు ఆటోలు 25 ద్విచక్ర వాహనాలను గుర్తించడం జరిగిందని పలువురు వాహనాల యజమానులకు ప్రత్యేకంగా కౌన్సిలింగ్ నిర్వహించారు ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేశ్వర్లు సీఐ కృష్ణ తోపాటు 12 మంది ఎస్ఐలు మతం 80 మంది పోలీసులు పాల్గొన్నారు.

# కె.జి.బి.విలలో తనిఖీలు నిర్వహించిన అధికారులు

- మహబూబ్‌నగర్ అర్బన్ కె.జి.బి.వి ని తనిఖీ చేసిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్
- విద్యార్థులతో పాటు అల్పాహారం చేసిన అదనపు కలెక్టర్
- మండలంలలో మండల ప్రత్యేక అధికారులు, ఎం.పి.డి. ఓలు, తహసిల్దార్ లు తనిఖీలు



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** జిల్లాలో రెండవ రోజు శనివారం కూడా మండలాల్లో సంక్షేమ వసతి గృహాలు, కె.జి.బి.విలు, పాఠశాలలు, కె.జి.బి.విలలో అదనపు కలెక్టర్, మండల ప్రత్యేక అధికారులు, ఎం.పి.డి. ఓ లు తనిఖీ లు నిర్వహించి ఆహార నాణ్యత, పరిశుభ్రత తదితర అంశాలను పరిశీలించారు మహబూబ్ నగర్ అర్బన్ కె.జి.బి.వి ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ శనివారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఉదయం అల్పాహార సమయానికి మహబూబ్ నగర్ పట్టణంలోని అర్బన్ కస్తూర్బా గాంధీ విద్యాలయాన్ని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో పాటు అల్పాహారాన్ని తీసుకున్నారు. ఈ తనిఖీలో వంటగది స్టోర్ రూమ్ తరగతి గదులు చేతులు కడుగు స్థలం త్రాగు నీరు ప్రాంతాలలో పరిశుభ్రతను పరిశీలన చేశారు. విద్యార్థులతో మాట్లాడుతూ కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయంలో కల సదుపాయాలను సమస్యలను తెలుసుకున్నారు . డిజిటల్ తరగతి గదిని పరిశీలించారు. ఉపాధ్యాయులు, ప్రత్యేక అధికారితో మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన పరిశుభ్రమైన భోజనాన్ని అందించవలనని కుళ్ళి పోయిన కూరగాయలను తీసుకోకూడదని బియ్యంలో పురుగు రాకుండా జాగ్రత్తలు చేపట్టాలని, బియ్యం ఎక్కువ రోజులు నిల్వ ఉండకుండా సరిపోయినంత మోతాదులో బియ్యం తీసుకొనవలెనని సూచించారు. వంట చేసేవారు వడ్డించేవారు పూర్తి జాగ్రత్తలు తీసుకొని పరిశుభ్రంగా వేడివేడిగా భోజనం విద్యార్థులకు వడ్డన చేయవలెనని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాలలో అమలు చేస్తున్న ఆహార భద్రత నియమాలను పరిశీలించినారు రుచి రిజిస్టర్ను పరిశీలించినారు మెనూ రిజిస్టర్ను పరిశీలించారు ఈ సందర్భంగా పాఠశాలలో అమలు చేస్తున్న విధానం కు ప్రత్యేక అధికారి ను అభినందించారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష సమయంలో బాలు యాదవ్ బైకాని పాల్గొన్నారు

***విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించే బాధ్యత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులదే – జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్***

భూత్పూర్ మండలంలోని తాటిపర్తి ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను సమగ్ర శిక్ష సీఎంఓ బాలు యాదవ్ బైకాని తో కలిసి జిల్లా విద్యాశాఖ అధికారి ప్రవీణ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఉన్నత పాఠశాలలో అమలు చేస్తున్న అక్షయపాత్ర భోజనమును రుచి చూశారు పాఠశాల పరిసరాలలో ఉన్న పరిశుభ్రతను కిచెన్ గార్డెన్ ను పరిశీలించారు. వంటగదిని పరిశీలించారు త్రాగునీరు మరియు వాడు నీరును కూడా పరిశీలించారు ప్రాథమిక పాఠశాలలో బియ్యం విలువ చేసే విధానాన్ని పరిశీలించారు విద్యార్థుల యొక్క అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు ఈ సందర్భంగా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులతో మాట్లాడుతూ విద్యార్థులకు పరిశుభ్రమైన భోజనాన్ని అందించే బాధ్యత ఉపాధ్యాయుల పైన ఉన్నదని కాబట్టి విద్యార్థులకు సరైన విధంగా భోజనమును వండించి వేడివేడిగా అందివ్వాలని తెలియజేశారు బియ్యం కు పురుగులు పట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సరిపోయినంత మోతాదులోనే బియ్యం నిలువ ఉంచుకొనవలెనని ఎక్కువ కాలం బియ్యం నిల్వ ఉంటే పురుగులు పడడానికి అవకాశం ఉంది అని సందర్భంగా తెలియజేశారు. మిడ్జిల్ మండల కె.జి.బి.వి లో మండల ప్రత్యేక అధికారి జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేష్ తనిఖీ నిర్వహించి వంట గది, స్టాక్ పరిశీలించారు. మహబూబ్‌నగర్ పట్టణంలో బి.సి.బాలికల వసతి గృహాన్ని బి.సి.సంక్షేమ అధికారిణి ఇందిర తనిఖీ చేసి మెనూ ప్రకారం ఆహారం అందించాలని కోరారు. జడ్చర్లలో బి.సి.ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ హాస్టల్, ఎస్.సి.బాలుర హాస్టల్ లను తనిఖీ చేశారు.హాస్టల్ పరిశుభ్రత పాటించాలని, ఆహారం నాణ్యతగా అందించాలని సూచించారు. మూసాపేట మండలంలో కె.జి.బి.వి ని మండల ప్రత్యేక అధికారి,మత్స్య శాఖ అధి కారిణి రాధ తనిఖీ చేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం పరి శీలించారు.

## అన్ని వర్గాల సేవలో ఆనందం

(మొదటిపేజీ తరువాయి)



వాటిని పూర్తి చేస్తున్నాం చాలా వరకు పూర్తయ్యాయి. నేను గెలుపొందిన తర్వాత ఎన్ఆర్జి స్కీంలో నియోజకవర్గం లోని ప్రతిగ్రామానికి పదిలక్షల వరకు మంజూరి చేశాం, ఎస్సీ సబ్‌ప్లాన్ కిందకూడా మంజూరి చేశాం నియెజకవర్గంలో రోడ్లకు సంబందించి రూ.15కోట్లు మంజూరి చేశాం ఆర్అండ్‌బికి సంబందించి రూ.75కోట్ల పరకు పనులు మంజూరి దశలో ఉన్నాయి. ముఖ్యంగా రాష్ట్ర వ్యాప్తంగా 119నియోజకవర్గాలలో 42నియోజక వర్గాలకు ఇంటిగ్రేటెడ్ పాఠశాలలు మంజూరయితే అందులో మొదటి దశలోనే నియోజకవర్గానికి మంజూరి తేగలిగాం ఇదేగాక ఎందరో కళాకారులు ఇతర వర్గాల దీర్ఘకాలిక కోరిక అయిన కల్చరల్ సంటర్ ఒకటి జిల్లా కేంద్రంలో కట్టుకో బోతున్నాం మరో ముఖ్య విషయం ఏంటంటే నాగర్‌కర్నూల్ మెడికల్‌కాలేజికి మెడికల్ హాస్పిటల్ లేదు 550పడకలతో త్వరలోనే శంకు స్థాపన చేసుకోబోతున్నాం.

**ప్రశ్న :** సిఎంరేవంత్ రెడ్డి సొంత జిల్లా నాగర్‌కర్నూల్ హెడ్‌క్వార్టర్ ఎమ్మెల్యేగా అభివృద్ధి పనుల్లో కొత్త మంజూరీలు మైనా తీసుకు రాగలిగారా?

**జ :** ప్రత్యేకం అంటూ కాదుకానీ నాగర్‌కర్నూల్ నడిబొడ్డున దశాబ్దాల చరిత్ర కల్గిన ప్రభుత్వ జూనియర్‌కళాశాల భవనం పూర్తి శిథిలా వస్థకు చేరింది. దాన్ని పూర్తిగా డిస్మెంటల్ చేసి ఆ స్థానంలో సిఎస్ఆర్ స్కీం కింద కొత్తగా భవనంనిర్మించబోతున్నాం .నాగర్‌కర్నూల్ అర్బన్ డెవలవమ్‌మెంట్ అతారటీ మాద్వారా వెల్లిన వినతిని ముఖ్యమంత్రి అంగీకరించారు. నాగర్‌కర్నూల్ హెడ్‌క్వార్టర్‌గా అది ఫాం అవుతుంది.

**ప్రశ్న :** గెలిచి ఏడాది గడిచినా ఎన్నికల్లో పనిచేసిన కార్యకర్తలకు నమ్ముకున్న యువతకు ఎలాంటి ఉపాది పనులు కల్పించలేదన్న అసంతృప్తి వ్యక్త మవుతుంది దీనిపై ఏమంటారు?

**జ :** నిరుద్యోగులకు అతి త్వరలో స్కిల్ డెవలప్ మెంట్ కార్యక్రమాలు చేసేందుకు యత్నిసస్తున్నాం కొన్ని కారణాల వల్ల ఆలస్యం అవుతుంది. ఐతే ఉపాద్యాయ , నర్సింగ్ ఇతర శాఖల్లో నియామకాలకోసం త్వరిత గతిన ప్రభుత్వం చర్యలు చేపడుతుంది.అవి పూర్తయితే యువత,నిరుద్యోగులకు అవకాశాలు వస్తాయి. నియోజకవర్గానికి వస్తే ఇక్కడ ఎలాంటి పరిశ్రమలు లేవు అందువల్ల కొంత ఇబ్బందిగా మారింది. దీన్ని అధిగమించేందుకు స్కిల్ డెవలప్ మెంట్ ప్రోగ్రాం ఏర్పాటు చేయనున్నాం దీని వల్ల చదువుకున్నా నైపుణ్యంలేకపోతే ఉపాది అవకాశాలు లభించవు స్కిల్ డెవలప్ మెంట్ ప్రోగ్రాంల ద్వారా యువతకు నైపుణ్యత పెంచితే ఇక్కడే గాక అవకాశం ఉన్నచోట్లలో అయినా వారిని అకామడెట్ చేసే అవకాశం ఉంటుందని ఆలోచిస్తున్నాం.

**ప్రశ్న :** గత ప్రభుత్వంలో నేతలు కొందరువారి అనుచరులు అక్రమాలకు దోపిడీకి పాల్పడ్డ డ్డారని వారి అనినీతిని వెలికి తీసి ప్రజా క్షేత్రంలో నిలబెడతామని మాట్లాడిన మాటలు కేవలం ఎన్నికల స్టంటేనా?

**జ :** మాకుటుంభం ఎప్పుడు అవసరాలకోసం స్టంట్ల రాజకీయాలు చేయలేదు. పాల్పడే అలవాటు లేదు. జరిగిన దోపిడీలకు సంబందించి వివరాలు సేకరిస్తున్నాం. పూర్తి స్థాయిలో ఆధారాలు సేకరించినతర్వాత వాటిని బయట పెట్టి కచ్చితంగా చర్యలు తీసుకునేలా చూస్తాం

**ప్రశ్న :** నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీలో అవినీతి జరిగిందంటూ కొన్ని రాజకీయ పక్షాలు అందోళన చేస్తున్నాయి. దీనిపై మీరు నిర్లిప్తతగా ఉన్నారన్న అరోపణ మీపై ఉంది ఏమంటారు?

**జ :** అలాంటిది ఏమీ లేదు. దానిపై పూర్తి స్థాయిలో సమాచారం ఉంది. బాధ్యులను వదిలి పెట్టే సమస్యేలేదు.

**ప్రశ్న :** ఇంకా తండ్రిచాటు బిడ్డగానే ఉన్నావా? స్వంత నిర్ణయాలు తీసుకుంటున్నారా?

**జ :** చాలా వరకు నాకు స్వతంత్రంగానిర్ణయాలు తీసుకునే అవకాశం కల్పించాడు మా తండ్రి అయితే రాజకీయాలకు నేను కొత్త కావడంతో అయనకున్న సుదీర్ఘ అనుభం ద్వారా కొంత మేరకు నేర్చుకునే యత్నంలో అవసరం ఉందనుకున్నప్పుడు తప్పకుండా సలహాలు సూచనలు పాటించడం జరుగుతుంది.

**ప్ర :** ఏడాది కాలం ఎమ్మెల్యేగా సంతృప్తి కరంగా ఉన్నారా?

**జ :** ఎంతో చేయాలని ఉంది. ప్లాన్ ఉంది ఆచరణలో సహజంగా కొంత సమయం పట్టుంది. చూస్తుండగానే సంవత్సరం గడగిచి పోతుంది. ప్లానింగ్‌లోనూ పనులు చేయడంలోనూ ముందుకు సాగుతున్నందున ఫరవాలేదనిపిస్తుంది. ఐతే అనుకున్న అభివృద్ధి పనులు అన్నీ పూర్తి చేయగలిగనప్పుడే ఎవరికైనా సంపూర్తమైన సంతృప్తి కల్గుతుంది కదా.హడావిడిగా చేసి అసంపూర్తిగా వదిలి వేయడం కాకుండా పూర్తి స్థాయిలో చేసి తీరుతాం

**ప్ర :** ఎమ్మెల్యేగా మీ గెలుపుకోసం కృషిచేసిన కార్యకర్తలు ముఖ్యంగా యువత మీ ఏడాది పాలనపై సంతృప్తి గా ఉన్నారని మీరు అనుకుంటున్నారా?

**జ :** పుల్ ఫ్లెడ్జ్‌గా సంతృప్తిగగా లేరు. ఏ కార్యకర్తఅయినా తాను ఏదో రకంగా లబ్ది పొందాలన్న, పనిచేసుకునో ఉద్యోగం చేసే బతకాలన్న ఆలోచన ఉంటుంది. ఐతే ఏడాది కాలంలో మేమే ఇంకా ఏదో చేయాలన్న సంకల్పంతో ఉన్నాం కానీ పూర్తి స్థాయిలో పనులు కావడానికి సమయం పడ్తుంది. స్థానిక సంస్థల ఎన్నికలు వస్తే కొందరికి రాజకీయ లబ్ది పొందే అవకాశాలుంటాయి. ఇతర రంగాలలో కార్యక్రమాలు ముందుకు సాగితే కచ్చితంగా కార్యకర్తలకు యువతకు వారు కోరుకున్న ఆశలు నెరవేరే పరిస్థితి కల్గుతుంది. వారిని ఏదో రకంగా ఆదుకుంటానని హామీ ఇస్తున్నా .

**ప్ర :** ఏడాది పాలనలో మీ కార్యకర్తల్లో తృప్తి అసంతృప్తి తెల్సుకునేందుకు ఏమైనా ప్రయత్నం చేశారా?

**జ :** క్షేత్రస్థాయిలో కార్యకర్తలకు నాయకులకు ఉన్న సమస్యలు తెల్సుకునేందుకు త్వరలోనే మండల స్థాయిలో సమావేశాలు ఏర్పాటు చేస్తాం ఇప్పటికీ ఎక్కడైనా కార్యకర్తలకు ఇబ్బందులు వస్తే వెంటనే స్పందించి తగిన సాయం చేస్తున్నాం.

## రాష్ట్రస్థాయిలో రాణించాలి : డివైఎస్ఓ వెంకటేష్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లా జట్టులో ఎంపికైన అథ్లెట్లు రాష్ట్ర స్థాయిలో రాణించి పేరు తీసుకు రావాలని నారాయణపేట డివైఎస్ఓ వెంకటేష్ శెట్టి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో నీ మినీ స్టేడియంలో అండర్ 8,10,12 ఏళ్ల అథ్లెటిక్స్ జిల్లా జట్ల ఎంపిక జరిగింది. ఆయన మాట్లాడుతూ ఇక్కడ ఎంపికైన వారు రాష్ట్ర స్థాయిలో రాణించి ఉత్తమ ప్రతిభ కనబరచాలని జిల్లాకు పేరు తీసుకు రావాలని అన్నారు. అథ్లెటిక్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రమణ మాట్లాడుతు ఇక్కడ ఎంపికైన అథ్లెట్లు డిసెంబర్ 1న మంచిర్యాల లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. జట్ల ఎంపికలో 3 వందల మంది అథ్లెట్లు పాల్గొన్నారని తెలిపారు. ఎస్‌జిఎఫ్ కార్యదర్శి నర్సింహులు,పి ఈ టి లువెంకటప్ప, రాజేశ్, సాయినాథ్, శ్రీధర్, మౌలానా, వసంత్ రెడ్డి, అక్తర్ పాషా, కృష్ణవేణి, మహేష్,బీ రప్ప, సరిత తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని కొండా రెడ్డిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సాయిరెడ్డి మృతి చెందారు. శనివారం స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి కల్వకుర్తి ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న సాయి రెడ్డి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు, అనంతరం కుటుంబ సభ్యులు పరామర్శించి ఓదార్చారు, అదేవిధంగా మున్సిపాలిటీ పరిధిలోని ఆరోవ వార్డు కౌన్సిలర్ విజయలక్ష్మి భర్త బుచ్చయ్య అనారోగ్యంతో మృతి చెందారు, విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మృతుని నివాసానికి చేరుకొని పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు, కుటుంబ సభ్యులను పరామర్శించారు, ఆయన వెంట మాజీ నాయకులు బృంగి ఆనంద్ కుమార్ చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి, భూపతిరెడ్డి, సంజీవ్ యాదవ్, మిర్యాల శ్రీనివాస్ రెడ్డి, గోరేటి శ్రీనివాసులు, శ్రీధర్ రెడ్డి, చిన్న రాంరెడ్డి, సురేందర్ రెడ్డి, పుస్తకాల రాహుల్, సురేందర్ రెడ్డి, రమాకాంత్ రెడ్డి, పడకంటి వెంకటేష్, దున్న సురేష్ ఉన్నారు.

## గ్రామాలలో కుక్కల బెడదను అరికట్టాలి



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న పలు గ్రామాలలో కుక్కల బెడద ఎక్కువగా కావడం వలన ప్రజలు భయాందోళన చెందుతున్నారు వెంటనే అధికారులు స్పందించి గ్రామాలలో కుక్కల బెడదని ఆ రికట్టాలని కాంగ్రెస్ నాయకులు తెలియజేశారు. మండల కేంద్రమైన ఎంపీడీవో కార్యాలయంలో శనివారం కుక్కల బెడద ను అరికట్టాలని సుపరిండెంట్ హరీష్ రెడ్డికి కాంగ్రెస్ నాయకులువినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమం లో,మండల కాంగ్రెస్ అధ్యక్షులు రవీందర్, మోహన్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, తిర్మలా0పల్లి మాజీ ఉప సర్పంచ్, సురేందర్ రెడ్డి, సూరారం కృష్ణ, కేశపురం శంకర్ నాయక్, అయ్యవారిపల్లి తండా శీను నాయక్, సత్యం నాయక్, నవీన్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సత్య సాయి బాబా జయంతి పురస్కరించి పారిశుద్ధ కార్మికులకు దుస్తులు పంపిణీ చేసిన చిట్టెం మాధవరెడ్డి



**ధన్వాడ మేజర్ న్యూస్ :** సత్యసాయి 99 వ జయంతిని పురస్కరించుకొని సత్య సాయి సేవ సమితి జిల్లా కన్వీనర్ చిట్టెం మాధవరెడ్డి ధన్వాడ పారిశుధ్య కార్మికులకు, గ్రామపంచాయతీ సిబ్బందికి దుస్తులు పంపిణీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జట్రం లక్ష్మణ గౌడ్ చీరాల సుధాకర్ రెడ్డి, కెంచే నరేందర్, ఆనంద్ గౌడ్, శ్రీహరి, సత్యనారాయణ, నరేందర్ గౌడ్, నవీన్ ఆచారి, కమ్మరి వెంకట్ రాములు చారి, సంద లక్ష్మయ్య, అచ్చిబాబు, నేరెటి బాబా, కార్యకర్తలు మరియు గ్రామపంచాయతీ సిబ్బంది కార్బార్ ఉదయభాను, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వం విద్య వ్యవస్థను గాలికి వదిలేసింది

### - ఈనెల 30 న డైట్ కళాశాల భవనానికి శంకుస్థాపన - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాసరెడ్డి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** గత బిఆర్ఎస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేసిందని, స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆరోపించారు. శనివారం మహబూబ్ నగర్ పట్టణం లోని డైట్ , బిఇడి కళాశాల ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా బిఇడి చదివే విద్యార్థులు తాగునీరు లేదని, టాయిలెట్లు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం అని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా, వెంటనే విద్యార్థులకు టాయిలెట్లు ఏర్పాటు చేస్తామని , అక్కడే ఉన్న కాంట్రాక్టర్ ని పిలిచి వెంటనే విద్యార్థులకు టాయిలెట్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల క్రితం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నెలకొల్పిన డైట్ కళాశాల ఉమ్మడి రాష్ట్రంలో సైతం అత్యున్నతమైన కళాశాల గా పేరు తెచ్చుకుందని, ఇక్కడ కొన్ని భవనాలు శిథిలావస్థకు చేరుకున్నాయి కాబట్టి, 30 వ తేదీ నూతన భవనానికి శంకుస్థాపన చేస్తున్నట్లు ఆయన తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ గత దశాబ్ద కాలంలో విద్యావ్యవస్థ వైపు తిరిగి చూడలేదని, కాని ప్రజా ప్రభుత్వం విద్య వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి లో ముందుకు పోతుంటే వాళ్ళు చేయనిది మేము అభివృద్ధి చేస్తున్నందుకు వారికి కడుపు మంటగా ఉందని అన్నారు. అలాగే పాఠశాల లో కానీ, కళాశాల లో కానీ, అధ్యాపకులు కనీస వసతులు కల్పించే బాధ్యత తీసుకోవాలని ప్రతి పని ప్రభుత్వ బాధ్యత అని భావించరాదని, విద్యాసంస్థలో పనిచేసేవారు ఎవరైనా పిల్లలకు కనీస సౌకర్యాలు కల్పించే బాధ్యత తీసుకోవాలని అని ఆయన సూచించారు. ఒక వేల మనకు సంబంధం లేదని ఎవరైనా భావిస్తే విద్యావ్యవస్థ కు ద్రోహం చేసిన వారే అవుతారని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డైట్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మహ్మద్ మెరజుల్లా ఖాన్, బిఇడి కళాశాల ప్రిన్సిపాల్ గోవింద రాజు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, కౌన్సిలర్ తిరుమల వెంకటేష్, జిల్లా మత్స్యకారుల సంఘం అధ్యక్షులు గంజి ఆంజనేయులు, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, సత్తూర్ చంద్రకుమార్ గౌడ్, హాస్పిటల్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు బెజ్జుగం రాఘవేంధర్, ఫయాస్ ,గుండా మనోహర్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు జాబితా-2025 ప్రత్యేక సవరణ తుది గడువు నవంబర్ 28

### - 18 సంవత్సరాలు నిండిన వారు ఓటరుగా నమోదు చేసుకోవాలి - తహసిల్దార్ పాండు నాయక్



**లింగాల ,మేజర్ న్యూస్:** ఓటరు జాబితా 2025 సవరణ తుది గడువు ఈనెల28తో ముగుస్తుందని, అర్హులైన వారు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తాసిల్దార్ పాండు నాయక్ అన్నారు. శనివారం లింగాల ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన ఓటర్ జాబితా 2025 భాగంగా ప్రత్యేక కంపెయిన్‌ను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సంఘం నిబంధనలను ప్రమాణికంగా తీసుకొని కట్టుదిట్టంగా పకడ్బందీగా ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ధృవీకరణ చేపట్టాలని సూచించారు. 1 జనవరి 2025 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారు ఓటర్లుగా నమోదు చేసుకోవడానికి అర్హులని అన్నారు. ఫారం- 6 ద్వారా కొత్త ఓటర్ల ను నమోదు చేయాల న్నారు. ఫారం- 7 ద్వారా అభ్యంతరాలను నమోదు చేసుకోవచ్చన్నారు. ఫారం -8 సవరణలకు సూచిస్తుందని తెలిపారు. ఇందులో మార్పులు, చేర్పులు చేసుకోవచ్చన్నారు. నివాస గృహాల చిరునామాలను మార్చుకోవడం అదేవిధంగా ఓటర్ యొక్క కొత్త ఫోటోలను చేర్చడం, దివ్యాంగులను గుర్తించడం చూపించాలని సూచించారు. ఈనెల 28 లోపు అర్హులైన వారు ఆన్లైన్ వెబ్సైట్లో గాని ఓటర్ హెల్ప్ లైన్ మొబైల్ యాప్ ద్వారా గాని లేదా నేరుగా స్థానిక బిఎల్ఓ లకు సంప్రదించి దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓ లు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ అమలు జరిగే దాకా ఉద్యోగ నియామకాలు చేపట్టవద్దు

### - గుద్దటి ప్రవీణ్ మాదిగ



**అచ్చంపేట మేజర్ న్యూస్ :** రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు జరిగే దాకా ఉద్యోగ నియామకాలు చేపట్టవద్దని గుద్దటి ప్రవీణ్ మాదిగ రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరారు. శనివారం అచ్చంపేట మండలంలోని చెన్నారం గ్రామంలో ఎంఆర్పిఎస్ నూతన కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా గుద్దటి ప్రవీణ్ మాదిగ హాజరై సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగలను నిండా ముంచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అమలు జరిగే దాకా ఉద్యోగ నియామకాలు చేయవద్దని డిమాండ్ చేశారు. ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ అమలు జరిగేదాకా ఉద్యోగ నియామకాలు నోటిఫికేషన్లు భర్తీ చేయవద్దని,డీఎస్సీలో మాదిగ మరియు ఉపకులాల విద్యార్థులు నష్టపోవడం జరిగిందని,ఈ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాదిగ విద్యార్థులను నట్టేట ముంచడం జరిగిందని,కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పేందుకు మాదిగల సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఎంఆర్పిఎస్ నూతన గ్రామ కమిటీల ఎన్నిక ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధ సాధన కోసం ప్రతి మాదిగ నేను సైతం అంటూ మందకృష్ణ మాదిగ నాయకత్వంలో వర్గీకరణ సాధించడమే అంతిమ లక్ష్యంగా ప్రతి మాదిగ ఉపకులాల విద్యార్థులు, నిరుద్యోగులు, పోరాటానికి సిద్ధం కావాలి అని కోరారు. అనంతరం గ్రామ కమిటీ ఎన్నుకున్నారు. ఎమ్మార్పీఎస్ చెన్నారం గ్రామ కమిటీ. గ్రామా అధ్యక్షులుగా ఇంజామురి బాలస్వామి మాదిగ,ఉపా అధ్యక్షులు గుద్దటి గంగయ్య మాదిగ, కార్యదర్శిలు గుద్దటి సిద్దయ్య మాదిగ,గుద్దటి కైలాబ్ మాదిగ, ఉప కార్యదర్శిగా సౌట చంద్రమౌళి మాదిగ, గుద్దటి బాలయ్య మాదిగ, ప్రచార కార్యదర్శి డొక్కు కుమారు మాదిగ, గుద్దటి రేణయ్య మాదిగ, గుద్దటి బాలయ్య మాదిగ, సభ్యులు: గుద్దటి కాశన్న, గుద్దటి వెంకటయ్య, గుద్దుటి రమేష్, కొమ్ము శేఖర్, గుద్దటి రాజేందర్, గుద్దటి తిరుపతయ్య,గుద్దటి బాలయ్య,ఇంజమూరి శ్యామలయ్య,కుల పెద్దలు, ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆస్పత్రులను బలోపేతం చేయాలి

### - ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్లో ఫీజుల దోపిడీ అరికట్టాలి



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేసి ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటల్లో టెస్టుల పేరు తో కార్పొరేట్ హాస్పిటల్లో సామాన్య ప్రజలతో డబ్బులు అధికంగా వసూలు చేస్తున్నారని మహిళ సంఘం రాష్ట్ర సహకార కార్యదర్శి జయ లక్ష్మి బీ.మంజుల మండిపడ్డారు ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర కోశాధికారి జయలక్ష్మి ప్రగతిశీల యువజన సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఈశ్వర్ ప్రతాప్ రెండు యువజన సంఘాల ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రులను మెరుగుపరచాలని జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రులను ప్రైవేట్ ఆస్పత్రులను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ ఉన్న పేషంట్ల దగ్గర పరిస్థితి తెలుసుకొని వైద్యం పూర్తిస్థాయిలో అందుతుందా లేదా అని తెలుసుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపర్ డెంట్ దగ్గర వారు మాట్లాడుతూ పూర్తిస్థాయిలో వైద్య సిబ్బందినీనియమించాలని ప్రజలకు సరైన వైద్యం అందించాలని అన్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్పందించి రాష్ట్రంలో ఉన్న ప్రైవేట్ కార్పొరేట్ హాస్పిటలను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని ప్రజలకు పూర్తిస్థాయిలో ఉచిత వైద్యం అందించాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో మా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి జయ పివైఎల్ జిల్లా అధ్యక్షులు ఈశ్వర్ కార్యదర్శి ప్రతాప్ పివై ఎల్ జిల్లా నాయకులు రాము శ్రీకాంత్ మధు శ్రీను పీ ఓడబ్లూ జిల్లా నాయకులు సునీత సరళ సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పుట్టపర్తి శ్రీ సత్య సాయి బాబా జయంతి



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో శనివారము సింగల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య ఆధ్వర్యంలో పుట్టపర్తి శ్రీ సత్యసాయి బాబా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొమ్ము పర్వతాలు, ఎండి కుర్షిద్, ఎండి ఫరీద్, బాలస్వామి, వాటర్ లక్ష్మణ్, బతికే మల్లేష్, కొమ్ము సత్యం, మామిళ్ళపల్లి శారద, కారు యూనియన్ ఓనర్స్ సభ్యులు, అయ్యప్ప స్వాములు,హనుమాన్ స్వాములు, అధిక సంఖ్యలో సత్యసాయిబాబా భక్తులు పాల్గొని విజయవంతం చేసినారు.

## ప్రతి పశువు డాటాను సేకరించాలి

### - ఎమ్మెల్యే యన్నం శ్రీనివాస్ రెడ్డి



**పాలమూరు మేజర్ న్యూస్:** ప్రతి పశువు డాటాను సేకరించాలని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి చెప్పారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న పశు గణన సర్వేకు చెందిన పోస్టర్‌ను పశుసంవర్ధకశాఖ అధికారి మధుసూదన్ గౌడ్‌తో కలిసి శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శనివారం నుంచి ప్రారంభించనున్న పశుగణనలో భాగంగా మహబూబ్‌నగర్ నియోజకవర్గంలో ఉన్న ప్రతి పశువు డాటాను క్షేత్ర స్థాయిలో సేకరించాలన్నారు. భవిష్యత్తులో పశువులకు ఎలాంటి అనారోగ్య సమస్యలు కలగకుండా చూడాలని, జంతువులు సంరక్షణ గురించి వాటి యజమానులకు తగు సూచనలు సలహాలు ఇవ్వాలని ఆయన సూచించారు. అలాగే పశువుల యజమానులు కూడా పశువుల గణనకు వచ్చే అధికారులకు పూర్తి సమాచారం అందించి సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారులు డాక్టర్ వేంకటేశ్వర్లు, డాక్టర్ రాంప్రసాద్ పాల్గొన్నారు.

## 26వ తేదీ జిల్లా కేంద్రంలో జరిగే బైక్ ర్యాలీని విజయవంతం చేయండి

### - టియుసిఐ జిల్లా కార్యదర్శి బి.నరసింహ



**నారాయణపేట జిల్లాప్రతినిధి మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ రైతు కార్మిక వ్యతిరేక విధానాలు వ్యతిరేకిస్తు సంయుక్త కిసాన్ మోర్చా జాయింట్ ప్లాట్ ఫామ్ ఆప్ ట్రేడ్ యూనియన్స్ రైతు వ్యవసాయ కార్మిక సంఘాల రాష్ట్ర పిలుపులో భాగ అప్పిరెడ్డిపల్లి, అమ్మిరెడ్డిపల్లి, అప్పక్ పల్లి, జాజపూర్, షేర్నపల్లి, శాసన్ పల్లి, అవంగాపూర్, బండ గొండ, గని మోనిబండ, వందు జలమే తండాలో కరపత్రాలు పంచి ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి కార్యదర్శి ప్రశాంత్, టి యు సి ఐ జిల్లా కార్యదర్శి బి నరసింహ మాట్లాడుతూ కేంద్ర పాలకుల కార్పొరేట్ అనుకూల ఆర్థిక విధానాల వల్ల దేశ ప్రజలు, రైతులు కార్మికులు అనేక కష్టాలను ఎదుర్కొంటున్నారు తీవ్రంగా నష్టపోతున్నారుఅన్ని పంటలకు మద్దతు ధర వ్యవసాయ ఖర్చులకు 50 శాతం అదనంగా జోడించి అమలు చేయాలని, రుణమాఫీ చట్టం చేయాలని అనేక సంవత్సరాలుగా రైతులు పోరాడుతునరని అన్నారు కార్యక్రమంలో పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి: మండల ప్రత్యేక అధికారి మొగులప్ప



**ధన్వాడ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని కేజీ బీవీ స్కూల్ ఆకస్మికంగా తనిఖీ చేసిన మండల ప్రత్యేక అధికారి మొగులప్ప డిఆర్‌డిఓ సందర్శించి ఆహార పదార్థాలను స్టోర్ రూమును పరిశీలించడం జరిగినది .వంట సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి తగు సూచనలు జారిచేసినారు మరియు విద్యార్థులతో పాటు సహా పంక్తి భోజనము చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో జి ఎస్ డి ఓ పద్మ నలిని, ఎంపీడీవో సాయి ప్రకాష్, తాసిల్దార్ సింధుజ , మండల వ్యవసాయ అధికారి నవీన్ కుమార్ పాల్గొన్నారు.

# శవ రాజకీయాలు చేయడం మానుకోండి

### - అభివృద్ధిని ఓర్వలేక అసత్య ప్రచారాలు - ఎమ్మెల్యే డా.వంశీకృష్ణ



**వంగూరు మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి కేటీఆర్ శవ రాజకీయాలు చేయడం మానుకోవాలని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ మండిపడ్డారు. శనివారం మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సాయిరెడ్డి మృతి పై కేటీఆర్, హరీష్ రావు, గువ్వల బాలరాజు శవ రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. సాయి రెడ్డి ఇంటి మెయిన్ డోర్ ముందు అడ్డంగా గోడ కట్టారని దానికి సాయి రెడ్డి మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకున్నాడని దీనంతటికీ సీఎం సోదరులే కారణమని కేటీఆర్ అనడం ఎంతవరకు సబబు అన్నారు. సాయి రెడ్డి మెయిన్ డోర్ ముందు 30 ఫీట్ల రోడ్డు ఉందని వెనకాల ఉన్న ద్వారం గుండా రావడానికి దారి విడిచి పశువుల ఆసుపత్రి కాంపౌండ్ నిర్మాణాన్ని చేపట్టినట్లు తెలిపారు. కేటీఆర్ వాస్తవాలు తెలుసుకోకుండా జరిగిన సంఘటనపై ఆరోపణ చేయడం తగదన్నారు. ముఖ్యమంత్రి సొంత గ్రామంలో జరుగుతున్న అభివృద్ధి పనులను చూసి ఓర్వలేక అసత్యాలు మాట్లాడుతున్నారన్నారు. మాజీ మంత్రి కేటీఆర్, హరీష్ రావు, మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు శవ రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు. సొంత గ్రామాన్ని అభివృద్ధి చెయ్యాలన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 270 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టడం జీర్ణించుకోలేకపోతున్నారన్నారు, మిగులు రాష్ట్రంగా ఉన్న తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా చేసింది గత బిఆర్ఎస్ ప్రభుత్వమే అని దుయ్యబట్టారు, తెలంగాణ ప్రజలను ఓట్లు అడిగే నైతిక హక్కు బిఆర్ఎస్ కు లేదన్నారు, కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో ఐదు గ్యారంటీలు అమలు చేశామని గుర్తు చేశారు, అసత్య ప్రచారాలు చేస్తూ తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టించుదని హితవు పలికారు, సాయి రెడ్డి మృతి బాధాకరం అంటూ ఆ కుటుంబానికి ప్రగాఢ సంతాపాన్ని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ కమిషన్ మెంబర్ కె వి ఎన్ రెడ్డి, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్, స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

# దళారులుగా వ్యవహరిస్తే క్రిమినల్ చర్యలు

- త్వరలో ఇందిరమ్మ ఇండ్లు కొత్త పెన్షన్లు
- బిజినపల్లి మండలానికి 2.80 లక్షల కల్యాణ లక్ష్మి చెక్కులు
- ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి



**బిజినపల్లి మేజర్ న్యూస్:** కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ లబ్ధిదారుల ఎంపికలో లబ్ధిదారుల నుండి ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే వారిపై క్రిమినల్ చర్యలు తీసుకొని కటకటాల పాలు చేస్తామని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి హెచ్చరించారు శనివారం నియోజకవర్గంలోని బిజినపల్లి మండల కేంద్రంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులతో పాటు కల్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొంతమంది లబ్ధిదారుల ఎంపిక చేపిస్తామని డబ్బులు వసూలు చేస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని ఇలాంటి చర్యలకు ఎవరు పాల్పడిన ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. రాజకీయాలకు అతీతంగా తెలంగాణ రాష్ట్రంలో గతంలో ఎప్పుడు లేని విధంగా సంక్షేమ పథకాలకు లబ్ధిదారులను ఎంపిక చేయడం జరుగుతుందని వివరించారు. బిజినపల్లి మండలానికి 2 కోట్ల 80 లక్షల ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. రైతులు తమకున్న అపోహలను తొలగించుకోవాలని ప్రభుత్వం ఇచ్చిన రెండు లక్షల రుణమాఫీని అమలు చేసి తీరుతామని ఇప్పటికే లక్ష మరియు లక్షన్నర వరకు ఉన్న వాటిని రద్దు చేయడం జరిగిందని చిన్నచిన్న బ్యాంకుల సమస్యల వల్ల రెండు లక్షల రుణమాఫీ చేయలేదని త్వరలోనే అమలు చేసి తీరుతామని వివరించారు. డిసెంబర్లో ఇందిరమ్మ ఇండ్లు మరియు కొత్త పెన్షన్లను మంజూరు చేయడం జరుగుతుందని వివరించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రచారం చేయాలని ఎక్కడలేని విధంగా నియోజకవర్గ అభివృద్ధికి వందల కోట్ల నిధులను మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. త్వరలో 500 పడకల ఆసుపత్రి నిర్మాణం ప్రారంభిస్తామని ఇంటిగ్రేటెడ్ పాఠశాల ప్రారంభం తో పాటు అనేక పథకాలను అమలు చేయడం జరుగుతుందని వివరించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మిద్దె రాములు మాజీ పిఏసిఎస్ చైర్మన్ వెంకటస్వామి అమృత్ రెడ్డి బిజినపల్లి మాజీ సర్పంచ్ తిరుపతయ్య హరీష్ రెడ్డి బంగారయ్య మాజీ సర్పంచ్ రామచందర్ పండ్ల పాషా రెవెన్యూ అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు నాయకులు కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

## రంగనాయక స్వామిని దర్శించిన కోట్ల ఆంజనేయ మహా మండల శివదీక్ష స్వాములు

### - వులుపాల లక్ష్మి శేఖర్ రెడ్డి దంపతులు





**కొత్తకోట మేజర్ న్యూస్ :** హరిహరులకు ప్రీతికరమైన కార్తీక మాసం నాలుగవ శనివారం పురస్కరించుకుని మహా మండల శివదీక్ష శివ స్వాములు భక్తితో శ్రీరంగాపురం రంగనాయక స్వామిని దర్శించి ప్రత్యేక పూజర్చనలు చేపట్టారు. వనపర్తి జిల్లాలో ప్రసిద్ధిగాంచిన స్వామి ఆలయంగా దినదినం అభివృద్ధి చెందుతూ భక్తులకు కొంగు బంగారం అయ్యారు. ఈ సందర్భంగా మహా మండల శివదీక్ష శివ స్వామి శేఖర్ రెడ్డి దంపతులు మాట్లాడుతూ హిందూ సంప్రదాయాల ప్రకారం కార్తీక మాసానికి ఎంతో ప్రాముఖ్యత ఉంటుంది. కావున భక్తి, శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ శివ కేశవులిద్దరనీ ఆరాధిస్తారన్నారు. అంతే కాకుండా శ్రావణ మాసంలో లాగానే కార్తీక మాసంలోనూ ఎలాంటి మాంసాహారాలు ముట్టుకోకుండా నియమనిష్టలు పాటిస్తూ దీపాలు వెలిగించడం వల్ల సకల పాపాలు తొలగిపోతాయని నమ్ముతారన్నారు. హిందువులు ఎంతో పవిత్రంగా భావించే కార్తీక మాసం అన్ని మాసాలతో పోలిస్తే కార్తీక మాసం చాలా పవిత్రమైనదని స్కాంద పురాణంలో పేర్కొందన్నారు. మహిమాన్వితమైన ఈ మాసంలో బ్రహ్మముహూర్తంలో కార్తీక స్నానం.. కార్తీక దీపం వెలిగించడం అత్యంత శుభప్రదం అన్నారు. అనంతరం కృష్ణానది తీరంలోని బీచుపల్లి ఆంజనేయస్వామిని దర్శించుకుని కాయా కర్పూరాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. స్వామివారిని దర్శించుకున్న వారిలో మహా మండల శివదీక్ష శివ స్వామి వులుపాల లక్ష్మి శేఖర్ రెడ్డి దంపతులు, శాంతి రెడ్డి, దాసరి సురేష్, సురేందర్ రెడ్డి, భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల పెండింగ్ ఏరియల్స్ ఇవ్వాలని ధర్నా



**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మున్సిపాలిటీ కార్మికులకు తక్షణమే పెండింగ్ లో ఉన్న ఏరియల్స్ ను తక్షణమే ఇవ్వాలని సిఐటియు ఆధ్వర్యంలో పురపాలక కార్యాలయం ముందు శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ఎన్ రమేష్, మున్సిపల్ కార్మిక యూనియన్ జిల్లా అధ్యక్షుడు ఎం. ప్రభాకర్ లు మాట్లాడుతూ అమరచింత మున్సిపాలిటీలో పని చేస్తున్న కార్మికులకు 9 నెలల ఏరియల్స్ ఇవ్వాల్సి ఉందని తెలిపారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు వేతనాలను పెంచుతూ జీవో జారీ చేయడం జరిగిందని, అప్పటినుంచి ఆ ఏరియల్స్ పెండింగ్లో ఉన్నావని వారు తెలిపారు. పురపాలక పాలకవర్గం గానీ, అధికారులు గాని ఏరియల్స్ ను ఇవ్వడానికి నిర్లక్ష్యం చేస్తున్నారని వారు ఆందోళన చెందారు. ఇప్పటివరకు కార్మికులకు అధికారులు ఒక నెల ఏరియల్స్ మాత్రమే ఇచ్చారని తెలిపారు. పెండింగ్ లో ఉన్న ఎనిమిది నెలల ఏరియల్లును తక్షణమే ఇవ్వాలని కమిషనర్ నూరుల్ నజీబ్ కు వినతి పత్రం సమర్పిస్తూ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికులు హరికృష్ణ, సునీల్, రాజశేఖర్, తిప్పన్న, చిన్న, మహేందర్, రవీందర్, శ్రీను, అజేందర్, కతాల్, రాము తదితరులు పాల్గొన్నారు.

## ఓటరు నమోదులో నిర్లక్ష్యం చేయరాదు
### - డిప్యూటీ సీఈవో హరి సింగ్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** ఓటరు నమోదులో నిర్లక్ష్యం చేయరాదని డిప్యూటీ సీఈవో హరిసింగ్ తెలిపారు. శనివారం 083 కల్వకుర్తి అసెంబ్లీ నియోజకవర్గంలో ఓటరు నమోదు పై స్పెషల్ క్యాంపెయినింగ్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా కల్వకుర్తి పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పోలింగ్ బూత్ ను డిప్యూటీ సీఈఓ హరి సింగ్ పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటర్ల నమోదును పకడ్బందీగా చేపట్టాలని బిఎల్ఓ లకు సూచించారు. ఓటర్ నమోదులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై బిఎల్ఓ లకు హరి సింగ్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీను నాయక్, తాహసిల్దార్ ఇబ్రహీం, కమిషనర్ మహమూద్ షేక్, బిఎల్ఓ లు తదితరులు ఉన్నారు.

## అంబేద్కర్, పూలే ఆశయా సాధాకులు
### డాక్టర్ ఆర్.ఎస్. ప్రవీణ్ కుమార్



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో డా. ఆర్. ఎస్. ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ పేదల పక్షాన ఎల్లప్పుడూ దృఢంగా నిలిచే ద్రుడమైన నాయకుడు పేదల పేదరికానికి కారణం విద్య లేకపోవడమే అని గ్రహించి అత్యున్నత విద్యా ప్రమాణాలను అందించడానికి అహర్నిశలు శ్రమిస్తున్న విద్యాధికుడు లక్షల మంది పేద విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్యా ప్రమాణాలను పరిచయం చేసిన స్వాప్నికుడు అణచివేయబడ్డ ప్రజల వెనుకబాటుతనానికి సరైన నాయకత్వం లేకపోవడమే అని గ్రహించి ఆ లోటును పూడుస్తున్న భవిష్యత్తు ఆశా కిరణం స్వేరోస్ సంస్థను స్థాపించి వేలమంది విజన్ ఉన్న నాయకులను తయారుచేసి సమాజానికి అనేక సేవా కార్యక్రమాలను అందిస్తున్న సంఘసంస్కర్త అని వివరించారు వీరేష్, రాజు, లేమిరాజు, రాజేష్, ప్రవీణ్, అశోక్, ప్రతాప్, పవన్ పీటర్,భాస్కర్, మనోహర్,ఇజ్రాయేలు, పాల్గొన్నారు.

## పాలమూరు విశ్వవిద్యాలయ ఫుట్ బాల్ పురుషుల జట్టుకు ఎంపిక



**మహబూబ్ నగర్ స్పోర్ట్స్ మేజర్:** కేరళలోని కాలికట్ యూనివర్సిటీ లో జరిగే జాతీయస్థాయి సౌత్ జోన్ ఫుట్బాల్ పురుషుల ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొనుటకు నేడు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర కళాశాల మైదానంలో పాలమూరు విశ్వవిద్యాలయ ఫుట్ బాల్ పురుషుల జట్టుకు ఎంపికలు నిర్వహించారు. ఈ ఎంపికలకు 50 మంది వివిధ కళాశాలల నుండి క్రీడాకారులు హాజరైనట్లు పాలమూరు విశ్వవిద్యాలయ వ్యాయామ ఉపాధ్యాయుడు వై. శ్రీనివాస్ తెలిపారు. పాలమూరు విశ్వవిద్యాలయ ఫుట్ బాల్ జట్టుకు ఎంపికైన క్రీడాకారులు జాతీయ పోటీలలో పాల్గొంటారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మహబూబ్ నగర్ జిల్లా ఫుట్బాల్ సంఘం కార్యదర్శి భాను కిరణ్ వ్యాయామ ఉపాధ్యాయులు నాగేష్ పాల్గొన్నారు.

## అచ్చంపేట పట్టణంలో దొంగల హల్చల్
### - ఓ ఇంట్లో 15 తులాల బంగారం చోరీ



**అచ్చంపేట. మేజర్ న్యూస్ :** అచ్చంపేట పట్టణంలోని ఆదర్శనగర్ కాలనీలో శుక్రవారం అర్ధరాత్రి దొంగలు హల్చల్ చేశారు. ఒక ఇంట్లో 15 తులాల బంగారాన్ని దోచుకెళ్లారు. పోలీసుల వివరాలు ప్రకారం పదర మండలంలో ఎంఈఓ గా పనిచేస్తున్న బుచ్చిబాబుకు చెందిన అచ్చంపేటలోని ఇంట్లో బీరువాను ధ్వంసం చేసి 15 తులాల బంగారాన్ని దోచుకెళ్ళారు. జిల్లా కేంద్రం నుంచి వచ్చిన పోలీసు క్లూ టీం దొంగల ఆనవాళ్ళ కోసం ఇంట్లో ఆధారాలను సేకరిస్తున్నారు అచ్చంపేట పోలీసులు స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# దాదాపు 170 కోట్లతో మక్తల్ లో ఇంటిగ్రేటెడ్ స్కూల్

- పట్టణ శివారులో గొల్లపల్లి సమీపంలో త్వరలో ఏర్పాటు
- సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి ,మంత్రులకు ధన్యవాదాలు
- మఖ్తల్ ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి



**మక్తల్ మేజర్ న్యూస్ :** నియోజకవర్గ కేంద్రానికి దాదాపు 170 కోట్ల రూపాయలతో అత్యంత భారీ స్థాయిలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయనున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరైందని ఎమ్మెల్యే డాక్టర్ వాకిటి శ్రీహరి తెలిపారు. పట్టణ కేంద్రంలో నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఎమ్మెల్యే మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి చొరవతో మక్తల్ నియోజవర్గ కేంద్రానికి రెండో విడతలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు అయిందని.. ఇందుకు సహకరించిన సీఎం రేవంత్, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి లకు ధన్యవాదాలు తెలిపారు. తొలి విడతలో కేవలం పైలట్ ప్రాజెక్టు కింద 20 వరకు మాత్రమే మంజూరు కాగా.. వాటికి 50 కోట్లకు మించి నిధులు మంజూరు కాలేదని తెలిపారు. రెండో విడతలో సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా.. ఆయన ప్రత్యేక చొరవ చూపించి మక్తల్ నియోజవర్గ కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఉండాలని.. అందులో భాగంగా రెండో విడతలో మంజూరైన 26 ఇంటిగ్రేటెడ్ స్కూల్ లలో మక్తల్ కు చోటు లభించిందని.. ఈ సందర్భంగా సీఎం రేవంత్, ఇతర మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మొత్తంగా తొలి రెండు విడతలలో కలిపి దాదాపు 50 వరకు ఇంటిగ్రేటెడ్ స్కూల్ లకు మంజూరు కాగా.. కేవలం మూడు నాలుగు చోట్ల మాత్రమే వీటికి సంబంధించిన స్థలం, ఇతరత్రా అనుమతుల ప్రక్రియ లు పూర్తయ్యాయని.. అందులో మక్తల్ కూడా ఉందని ఎమ్మెల్యే తెలిపారు మక్తలు పట్టణ శివారులోని గొల్లపల్లి సరిహద్దు వద్ద దాదాపు 20 ఎకరాల విస్తీర్ణంలో సుమారు 2500 మందికి పైగా విద్యార్థులు దాదాపుగా కేజీ నుంచి పీజీ వరకు చదువుకునే విధంగా భవిష్యత్తులో సైతం అన్ని రకాలుగా ఉపయోగపడేలా ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను దాదాపు 170 కోట్ల రూపాయలు నిధులతో ఏర్పాటు చేసుకోబోతున్నామని అన్నారు. సర్వే తో పాటు, కలెక్టర్ ,ఇతర రెవెన్యూ అధికారులు అందరూ స్థలానికి సంబంధించి అన్ని ప్రక్రియ పనులు పూర్తి చేయగా.. రాబోయే రోజుల్లో వీలైతే సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగానే ఇంటిగ్రేటెడ్ స్కూల్ పనులకు ప్రారంభోత్సవం చేసుకుందామని అన్నారు. దీంతోపాటు నారాయణపేట జిల్లా కేంద్రంలో మెడికల్ కాలేజీకి అనుబంధంగా నర్సింగ్ కాలేజ్ కోసం నారాయణపేట ఎమ్మెల్యే పర్ణికా రెడ్డి తో కలిసి సీఎం రేవంత్ దృష్టికి తీసుకెళ్లగా.. వెంటనే 26 కోట్లతో నర్సింగ్ కాలేజీని సీఎం మంజూరు చేశారని తెలిపారు. ఇక మక్తల్ పట్టణంలో 150 పడకల ప్రభుత్వాసుపత్రికి గతంలో కేవలం మంజూరు మాత్రమే ఉందని, తాను ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత స్థలానికి సంబంధించి సర్వే , ఇతరత్రా పనులను పూర్తిచేసుకుని అది కూడా త్వరలో పనుల ప్రారంభోత్సవం ఉంటుందని.. దీంతోపాటు కృష్ణాలో పీహెచ్ సీ సెంటర్ నిర్మాణ పనుల సైతం ప్రారంభించుకున్నామని తెలిపారు. మక్తల్ పట్టణంలో అతి త్వరలో ఏర్పాటు కానున్న కోర్టుకు సంబంధించి పరిధి ప్రాంతం కోసం ఇటీవలే గెజిట్ విడుదలైందని.. అందులో భాగంగా ఐదు మండలాలు మక్తల్, మాగనూరు, కృష్ణ , ఉట్కూరు, నర్వలను కలిపి మక్తల్ కోర్టు కిందే నిర్ణయించారని అన్నారు. ఇటీవలే సిసి రోడ్లు, ఇతర రోడ్ల మరమ్మత్తు కోసం ఇప్పటికే 15 కోట్లు మంజూరవగా ఆ పనులు ప్రారంభించుకున్నామని.. వీటితోపాటు అదనంగా మరికొన్ని రోడ్ల కోసం యాభై కోట్ల నిధులు అతి త్వరలో విడుదల కానున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. ముంపు గ్రామాల సమస్యకు సైతం అతి త్వరలో పరిష్కారం లభిస్తుందని ఆ దిశగా ప్రయత్నాలు సాగుతున్నాయని అన్నారు. మక్తల్ నియోజవర్గ అభివృద్ధి తన ప్రధాన ధ్యేయమని ఇందుకోసం ఎవరు సలహాలు, సూచనలు ఇచ్చిన వాటిని స్వీకరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలకృష్ణారెడ్డి, లక్ష్మారెడ్డి , కట్ట సురేష్ గుప్తా, మండల అధ్యక్షుడు గణేష్ కుమార్, టౌన్ ప్రెసిడెంట్ రవి కుమార్, చంద్రకాంత్ గౌడ్, గొల్లపల్లి నారాయణ, గాయత్రి అనిల్, కట్ట వెంకటేష్ , శ్రీనివాస్ రెడ్డి, బోయ వెంకటేష్, కల్లూరి గోవర్ధన్ , గుంతలి రవి తదితరులు పాల్గొన్నారు.

# 30 ఏళ్లు పైబడిన వారందరికీ మధుమేహ పరీక్షలు నిర్వహించాలి

- అదనపు కలెక్టర్ సంచిత్ గాంగ్వార్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** మిషన్ మధుమేహ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఎంపిక చేసిన 5 పీహెచ్సిల పరిధిలో 30 ఏళ్లు పైబడిన ప్రతి ఒక్కరికీ డయాబెటిస్ స్క్రీనింగ్ వేగంగా పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా వైద్యాధికారి శ్రీనివాస్ తో కలిసి మెడికల్ ఆఫీసర్లతో సమావేశం నిర్వహించారు. అదనపు కలెక్టర్ మాట్లాడుతూ మిషన్ మధుమేహ లో భాగంగా ఎంపిక చేసిన 5 పీహెచ్సిల పరిధిలో 30 ఏళ్లు పైబడిన ప్రతి ఒక్కరికీ డయాబెటిస్ స్క్రీనింగ్ చేపట్టాలన్నారు. స్క్రీనింగ్ చేసేటప్పుడే వివరాలను ఆన్లైన్లో అప్డేట్ చేసి అభా ( ఆయుష్మాన్ భారత్) ఐడి జనరేట్ చేయాలన్నారు. ఆశాలు, సూపర్వైజర్లు, హెల్త్ అసిస్టెంట్లు, మెడికల్ ఆఫీసర్లు అందరూ సమన్వయం చేసుకుంటూ ప్రక్రియ పూర్తి చేయాలని చెప్పారు. ఇప్పటివరకు ఎంతమందికి స్క్రీనింగ్ పూర్తి చేశారు అని అదనపు కలెక్టర్ ప్రశ్నించగా, 29 వేల మందికి పూర్తయిందని అధికారులు సమాధానం ఇచ్చారు. డిసెంబర్ 31 లోపు అందరికీ పూర్తిచేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ ప్రక్రియను పూర్తి చేసే విషయంలో నిర్లక్ష్యం వహించరాదని సూచించారు. సమావేశంలో వైద్యాధికారులు, హెల్త్ అసిస్టెంట్లు, సూపర్వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

# దేశం గర్వించదగ్గ శాస్త్రవేత్తలుగా విద్యార్థులను తయారు చేయాలి

- వనపర్తి నియోజకవర్గంలో విద్య వైద్యం, వ్యవసాయ అభివృద్ధికై రూ : 550 కోట్లతో ప్రణాళికలు సిద్ధం
- రూ : 160 కోట్లతో సీఎం రేవంత్ రెడ్డి చదువుకున్న పాఠశాలలో అభివృద్ధి పనులు
- వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి




**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఉపాధ్యాయులు పేద విద్యార్థుల చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారిని దేశం గర్వించదగ్గ ఉత్తమ శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి పిలుపునిచ్చారు. వనపర్తి నియోజకవర్గం లో విద్య .వైద్య శాఖలో మౌలిక సదుపాయాలు కల్పించడంతోపాటు వ్యవసాయశాఖ అభివృద్ధికి రూ: 550 కోట్లతో ప్రణాళికలు రూపొందించి సీఎం రేవంత్ రెడ్డికి ఇవ్వడం జరిగిందని.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చదువుకున్న వనపర్తి జిల్లా పరిషత్ పాఠశాలలో మౌలిక సదుపాయాలు ఇతర అభివృద్ధి కోసం 160 కోట్ల రూపాయల నిధులను సీఎం మంజూరు చేయనున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు . .52వ రాష్ట్రీయ జిల్లాస్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో విద్యార్థులు ప్రదర్శించిన ప్రయోగాలకు సార్ధకత చేకూరేల, ఉపాధ్యాయులు తల్లిదండ్రులు సహకరించాలని అప్పుడే వాటికి సార్ధకత లభిస్తుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు ఈనెల 21, 22, 23 తేదీలలో వనపర్తి పట్టణంలోని సూర్యచంద్ర ప్యాలెస్ స్కూల్లో నిర్వహించిన 52వ రాష్ట్రీయ జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ముగింపు సమావేశం శనివారం ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జి చిన్నారెడ్డి రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డిలతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వనపర్తి నియోజకవర్గంలో విద్యా. వైద్య, వ్యవసాయ శాఖల అభివృద్ధి కోసం ఇప్పటికే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారికి 550 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు విజ్ఞాపనలు సమర్పించి ఉన్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు ఇందులో కేవలం 160 కోట్లు వనపర్తి లో ముఖ్యమంత్రి చదువుకున్న పాఠశాల అభివృద్ధికి కేటాయించామని ఎమ్మెల్యే పేర్కొన్నారు ప్రస్తుతం విద్యాభివృద్ధి కోసం వనపర్తి నియోజకవర్గానికి ఎడ్యుకేషనల్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ హబ్ మంజూర అయిందని దీంతో వనపర్తి నియోజకవర్గంలోని విద్యార్థులకు ఉన్నత విద్యను అందించబోతున్నామని ఎమ్మెల్యే చెప్పారు అలాగే 25 ఎకరాలలో స్పోర్ట్స్ స్కూల్ నిర్మించేందుకు సైతం అనుమతులు మంజూరయ్యాయని తెలంగాణ రాష్ట్ర మొత్తంలో కేవలం రెండు స్పోర్ట్స్ స్కూల్ మంజూరు కాగా అందులో వనపర్తి ఒకటి అవ్వడం గమనార్కమణి ఎమ్మెల్యే పేర్కొన్నారు ఈ సందర్భంగా వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఆయన బహుమతులు అందజేశారు కార్యక్రమంలో, వనపర్తి పట్టణ మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, జిల్లా దిశా కమిటీ సభ్యులు శంకర్ నాయక్, జిల్లా విద్యాధికారి గోవిందరాజులు, జిల్లా సైన్స్ అధికారి శ్రీనివాసులు, మండలాల విద్యాధికారులు వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,వనపర్తి పట్టణ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద భరితంగా కల్వర్టు

**ధన్వాడ మేజర్ న్యూస్ :** నారాయణ పేట నుండి మహబూబ్నగర్ వెళ్ళే ప్రధాన రాహాదారిలో ధన్వాడ నూతన బస్టాండ్ పక్కన ప్రమాద కరంగా ఉన్నటువంటి కల్వర్టు రోజుకు పది సార్లు ఇక్కడ నుంచే ప్రయాణం చేసెటప్పటికి పట్టించుకోని అధికారులు గతంలో కూడా ఇట్టి కల్వర్టు దగ్గర ఎన్నో ప్రమాదాలు జరిగిన ఇప్పటికీ వరకు స్పందన లేదు ఇరుకుగా ఉండే ఆ కల్వర్టు వల్ల చాలా మంది ప్రయాణికులు ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారు కాబట్టి తక్షణమే నారాయణపేట శాసన సభ్యురాలు డాక్టర్ చిట్టెం పర్ణిక రెడ్డి ఇట్టి కల్వర్టు ను వెడల్పు చేసి భవిష్యత్తులో ఎలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ధన్వాడ యువత తరపున కోరుచున్నారు.

## సదర్ సయ్యాట కరపత్రిక ఆవిష్కరణ



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలో ఈ నెల 25న నిర్వహించే యాదవుల సదర్ ఉత్సవ కరపత్రాలను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా యాదవ మహా సభ నాయకులు మాట్లాడుతు ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. జిల్లా కేంద్రంలో మొట్ట మొదటి సారిగా నిర్వహిస్తున్న కార్యక్రమానికి రాష్ట్ర నాయకులతోపాటు జిల్లా ప్రజా ప్రతినిధులు, పరిపాలనాధికారులు,పుర ప్రముఖులు హాజరయ్యే ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజలు ముఖ్యంగా యాదవ బంధు మిత్రులు పెద్ద సంఖ్యలో హాజరయ్యి కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు కార్యక్రమంలో సదర్ ఆహ్వాన కమిటీ అధ్యక్షులు బాలప్ప యాదవ్, కన్వీనర్ రఘువీర్ యాదవ్,యాదవ మహా సభ జిల్లా కన్వీనర్ తిరుపతి యాదవ్ కో-కన్వీనర్లు కృష్ణయ్య యాదవ్, శ్రీనివాస్ యాదవ్ కోశాధ్యక్షులు గోపాల్ యాదవ్, ఉప కోషాధ్యక్షులు చెన్నప్ప యాదవ్, రాజేష్ యాదవ్ , శశికాంత్ యాదవ్,భాస్కర్ యాదవ్ పాల్గొన్నారు.

## ఒలంపిక్ ప్రధాన కార్యదర్శి మల్లారెడ్డిని సన్మానించిన విశ్రాంత పిఈటి బి.గోపాలం



**మక్తల్. మేజర్న్యూస్:** తెలంగాణ రాష్ట్ర ఒలంపిక్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శిగా ఈనెల 21 ఒలంపిక్ అసోసియేషన్ భవన్లో జరిగిన ఎన్నికల్లో ఏకగ్రీవంగా ప్రధాన కార్యదర్శిగా నూతనంగా ఎన్నికైన పి మల్లారెడ్డిని నారాయణపేట జిల్లా 2సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విశ్రాంత పీఈటి బి.గోపాలం,భరత్, మరాటి అశోక్, రాజేష్ ,సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా పి. మల్లారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గల మారుమూల గ్రామాలకు క్రీడలను విస్తరింప చేయడానికి కృషి చేస్తానని అలాగే క్రీడా రంగానికి, క్రీడాకారులకు అన్ని రకాలుగా అందుబాటులో ఉండి ,క్రీడల అభివృద్ధి కొరకు రాష్ట్ర ఒలింపిక్ అసోసియేషన్ తరపున కృషి చేస్తానని అన్నారు.

## బీహెచ్ఎంఎస్ సర్టిఫికెట్ పొందిన మరాఠీ సాయి ప్రసన్న



**ధన్వాడ మేజర్ న్యూస్ :** ధన్వాడ మండలానికి చెందిన మరాటి నారాయణ కూతురు మరాఠీ సాయి ప్రసన్నకు ఎం ఎన్ ఆర్ మెడికల్ కాలేజీ నందు జరిగిన బీహెచ్ఎంఎస్ పట్టా సర్టిఫికెట్ పట్ల స్థానిక ప్రజలు వర్షం వ్యక్తం చేశారు. కాలేజీ విసి రవివర్మ ,కాలేజీ వ్యవస్థాపకులు ఎం నాగరాజు చేతుల మీదుగా డాక్టర్ మరాటి సాయి ప్రసన్న పట్టా అందుకున్నారు.

## రాజాపూర్లో ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండల కేంద్రంలో బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి లక్షలాది మంది నిరంపేదలకు భవిష్య త్తు అందించిన మాజీ ఐపియస్, భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలను శనివారం రాజాపూర్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ యువత ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజాపూర్ మండల ఉప సర్పంచ్ అల్లే శ్రీనివాస్, నియోజకవర్గం సోషల్ మీడియా ఇంచార్జి విజయకుమార్, యువత మండల అధ్యక్షులు బంగారి వెంకటేష్, పార్టీ ఉపధ్యక్షులు రచమళ్ళ యాదగిరి, శ్రీను నాయక్,బిసి సెల్ మండల అధ్యక్షులు శేఖర్ యాదవ్ యువ నాయకులు పోలేమోని లింగం, కడాల ఆంజనేయులు, పోలేపల్లి నర్సిములు,నరసింహ నాయక్,పల్లె రవి,అనిల్ కుమార్, మల్లేష్, నరేష్ నాయక్, షబ్బీర్,నరేష్,కావాలి రవి, బారి, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి



**ధరూర్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ధరూర్ మండలానికి వివిధ గ్రామాలకు సంబంధించిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధికి నమోదు చేసుకున్న వారికి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కురవ హనుమంతు, మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి డి.ఆర్ విజయ్ ,డి.వై రామన్న, మహబూబ్, ప్రభాకర్ గౌడ్, వీరన్న గౌడ్,దర్శెల్లి, శ్రీరాములు, బషీర్ , కర్రెప్ప, గోవిందు, నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ కుల గణన సర్వే ప్రక్రియ నుండి ఉపాధ్యాయులను మినహాయించాలి

### - పీఆర్టీయూ తెలంగాణ జిల్లా అధ్యక్షుడు శ్యాంబాబు

**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** నవంబర్ ఆరవ తేదీ నుండి చేపట్టిన సామాజిక ఆర్థిక విద్య రాజకీయ కుల గణన ప్రక్రియలో ఉపాధ్యాయులను విధులు కేటాయించి నవంబర్ ఆరవ తేదీ నుంచి సర్వే నిర్వహించడం వల్ల పాఠశాలలని కేవలం ఒకే పూట నిర్వహించడం జరిగింది. ఈ ప్రక్రియ 21వ తేదీ వరకు పూర్తయింది. ఇంటింటికి తిరిగి సర్వే చేసిన ఉపాధ్యాయులు దానికి సంబంధించిన ఫారాలను సంబంధిత మండల అధికారులకు సమర్పించారు. ఇంతటితో ఉపాధ్యాయులకు కేటాయించిన విధి నిర్వహణ పూర్తయింది. తదనంతరం ఈ సర్వే ఫారాలను కంప్యూటర్ రేషన్ చేయాల్సిన బాధ్యత సంబంధిత ప్రణాళిక విభాగ అధికారులకు ఉంటుంది. కానీ సర్వే చేసిన ఉపాధ్యాయులను మండల కార్యాలయాలకు మౌఖికంగా పిలిపించుకొని సర్వే పారాలను కంప్యూటర్ట్కజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని పిలిపిస్తున్నారు ఇప్పటికే 15 రోజులుగా పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేక విద్యార్థుల యొక్క అభ్యసన స్థాయి తగ్గిపోయింది. ఇంకో పది రోజులు పాఠశాలలో ఉపాధ్యాయులు లేకపోతే వారందరూ ప్రైవేటు బాట పట్టే అవకాశం ఉంది కావున ఈ ప్రక్రియ నుండి ఉపాధ్యాయులను మినహాయించి ప్రతిరోజు రెండు పూటలు ఉపాధ్యాయులు పాఠశాలలకు హాజరయ్యేలా అనుమతించాలని శనివారం ఒక ప్రకటనలో పీఆర్టీయూ తెలంగాణ జిల్లా అధ్యక్షుడు శ్యాంబాబు కోరారు.

## రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర స్వామినాథన్ సిఫారసుల మేరకు అమలు చేయాలి

### - కమ్యూనిస్టు, కార్మిక, రైతుల సంఘాల నేతల డిమాండ్



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర స్వామినాతను సిఫారసుల మేరకు నిర్ణయించి అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వెంక ట్రామిరెడ్డి అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం నేత బి యాదగిరి డిమాండ్ చేశారు. శనివారం రోజు నారాయణపేట జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో వరి కొనుగోలు వివరాలను రైతులను వ్యాపారులను అడిగి తెలుసుకున్నారు. రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర అందకపోవడంతో రైతులు తీవ్ర నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు . ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర రైతులకు ఎలాంటి మేలు జరగడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ రైతు కార్మిక కర్షక ప్రజా వ్యతిరేక విధానాలు నివసిస్తూ నవంబర్ 26న జరిగే నిరసన ర్యాలీలో రైతులు కార్మికులు, కూలీలు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. మార్కెట్ యార్డులో విస్తృతంగా పర్యటించి సమస్యలను తెలుసుకున్నారు . ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నేతలు బి నారాయణ, శివకుమార్ ప్రకాష్ ,వెంకటప్ప, రాములు ,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## తక్షణం 317 జీఓ బాధితులకు న్యాయం చేయాలి

### - పీఆర్టీయూ తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి



**మహబూబ్నగర్ మేజర్న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ద్వారా ఇచ్చిన మాట ప్రకారం తక్షణమే 317 జీఓ బాధితులకు వారి స్థానికత మరియు స్పౌజ్, వైద్య కారణాల ఆధారంగా వారి వారి సొంత జిల్లాలకు బదిలీ చేసి న్యాయం చేయాలని పీఆర్టీయూ తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షులు గాల్ రెడ్డి హర్షవర్ధన్ రెడ్డి శనివారం మహబూబ్ నగర్ శాసన సభ్యులు యెన్నం శ్రీనివాస్ రెడ్డిని క్యాంపు కార్యాలయంలో కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, 6/12/2021 రోజు 317 జీఓ వల్ల వేలాది మంది ఉపాధ్యాయ ఉద్యోగులు తమ తమ స్థానికత ను కోల్పోయి సొంత జిల్లాలను వదిలి చెల్లాచెదురు అయ్యారు. ఆ రోజు నుండి బాధితుల పక్షాన నిలబడి అనేక ఉద్యమాలు చేయడం జరిగింది. ఇచ్చిన మాటను తప్పని సోనియా గాంధీ వారసులుగా 317 జీవో బాధితులకు త్వరగా న్యాయం జరిగే విధంగా ఎమ్మెల్యేలంతా ముఖ్యమంత్రిని కలిసి ఒప్పించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో పీఆర్టీయూ తెలంగాణ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ యుగంధర్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు భూపతి సింగ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నాగిరెడ్డి, జిల్లా అధ్యక్షుడు శ్యామ్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి రమాకాంత్, నవాబుపేట మండల అధ్యక్షకార్యదర్శులు శ్యామ్ సుందర్ రెడ్డి, రామకృష్ణ, జిల్లా కార్యదర్శి నర్సింహులు, గిరిజన సంక్షేమ గురుకుల ఉపాధ్యాయ సంఘ నాయకులు కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వాలు మారినా..మారని రైతుల బతుకులు

### - సిపిఐ జిల్లా కార్యదర్శి బాల్ కిషన్ - రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అల్వాల్ రెడ్డి



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వాలు మారినా రైతుల జీవితాలు మాత్రం మారడం లేదని సిపిఐ జిల్లా కార్యదర్శి బాల్ కిషన్, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అల్వాల్ రెడ్డి అన్నారు. శనివారం రాజాపూర్ మండల కేంద్రంలో నిర్వహించిన జీపు జాత కార్యక్రమంలో వారు మాట్లాడారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, రైతులను మోసం చేసిన వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని అన్నారు. ఎకరాకు పంట రుణం లక్ష రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవడానికి ఎకరా భూమిని కుదపెట్టుకొని 30 లక్షల రుణం చెల్లించాలని పేర్కొన్నారు. తప్పుడు కొలతలు, రికార్డులలో తప్పులు రాసి రైతులను వేధిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈ జీపు జాత కార్యక్రమంలో జిల్లా రైతు సంఘం అధ్యక్షులు భీమయ్య, ఏఐటిసి నాయకులు ఆంజనేయులు, సిపిఐ, ఏఐటిసి, రైతు సంఘం నాయకులు తదితరులు ఉన్నారు.

## రైతులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి : లక్ష్మీపతి



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రతి రైతు చట్టాల గురించి తెలుసుకొని వ్యవసాయంలో నష్టపోకుండా చూసుకోవాలని చీఫ్ లీగల్ ఎయిడ్ లక్ష్మీ గణపతి గౌడ్ అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు సింగారం రైతు వేదిక జాజాపూర్ రైతువేదికలలో శనివారం జరిగింది ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ లక్ష్మీపతి గౌడ్ అసిస్టెంట్ నాగేశ్వరి, న్యాయవాది కాలేశ్వర్ పాల్గొన్నారు. ప్రభుత్వం అమలు చేసే సంక్షేమ పథకాలు అన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వారు తెలిపారు. రైతులకు సంబంధించి నాలుగు చట్టాలు ఉన్నాయని విత్తనాలు ఎరువులు మందులు ఉపయోగించి వాళ్లకు నిత్య అవసరాల చట్టం ఉందన్నారు. నకిలీ ఎరువులు మందులు విక్రయిస్తుంటే పోలీసులకు సమాచారం అందించాలన్నారు. ఉచిత న్యాయ సలహాలు కొరకు 15100 కు ఫోన్ చేస్తే తెలుపుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జాన్ సుధాకర్ దినకర్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ మైనారిటీ నాయకుడు సుల్తాన్ మృతి

### - మృతదేహానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి



**మదనాపురం మేజర్ న్యూస్ :** మదనాపురం మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు సుల్తాన్ ప్రమాదవశాత్తు మరణించారని తెలుసుకొని దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మృతు దేహానికి పూల మాల వేసి నివాళర్పించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు కృష్ణయ్య యాదవ్, కో ఆప్షన్ సభ్యులు చాంద్ పాషా, మండల పార్టీ అధ్యక్షులు బిట్లి యాదగిరి, మాజీ సర్పంచ్ రామ్ నారాయణ, టౌన్ అధ్యక్షులు ఆవుల బాలకృష్ణ, మాజీ మార్కెట్ డైరెక్టర్ వెంకటేష్ యాదవ్, నక్క సత్యం, యాదవ్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు కురుమూర్తి, మాజీ ఉపసర్పంచ్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు గన్నేపల్లి మనోజ్ కుమార్ సీనియర్ నాయకులు దళిత బంధం మాజీ చైర్మన్ శ్రీనివాసులు మండల యూత్ అధ్యక్షులు రాజ్ కుమార్ ఉప సర్పంచ్ అశోక్ సీనియర్ నాయకులు టికే కురుమయ్య వాసు రెడ్డి మాసన్న,నరసింహ గౌడ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత



**రేవల్లి మేజర్ న్యూస్ :** ఎలాంటి అనుమతులు లేకుండా నాగర్ కర్నూల్ కు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను శనివారం మధ్యాహ్నం స్థానిక వీఆర్ఏ బుచ్చయ్య పట్టుకున్నారు.ట్రాక్టర్ డ్రైవర్ మహేష్ తెలిపిన వివరాల ప్రకారం, మండల పరిధిలోని కొంకలపల్లి గ్రామ శివారులో నుండి ఒక ట్రాక్టర్ ట్రిప్పు ఇసుక ఐదువేల రూపాయలు చొప్పున నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం కు తరలిస్తున్నామని, ట్రాక్టర్ ఓనర్ ఎవరో తనకు తెలియదని, అందుకు తన దగ్గర సరైన ఆధారాలు లేవని చెప్పడం శోచనీయం .ఈ అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను వీఆర్ఏ బుచ్చయ్య తాసిల్దార్ లక్ష్మీదేవి ఆదేశాల మేరకు ఇసుక ట్రాక్టర్ పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది.అనుమతులు లేకుండ ఎవరైనా సరే ఇసుక ను అక్రమంగా రవాణా చేస్తే ఎంతటి వారైనా సరే కఠిన చర్యలు తప్పవని తహసిల్దార్ లక్ష్మీదేవి హెచ్చరించారు. దీనిపైధర్యాప్తు చేస్తన్నాము అని, పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది తహసీల్దార్ లక్ష్మి దేవి అన్నారు.

## పౌరహక్కుల నేత కామ్రేడ్ పురుషోత్తం వర్ధంతి సందర్భంగా ఆయనకు ఘన నివాళి



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ మండలంలోని చిన్న తాండ్రపాడు గ్రామంలో పుట్టి పెరిగిన పౌర హక్కులనేత గత కాలంలో హైదరాబాదులో హత్య గురైన విషయం మనందరికీ తెలిసినదే, ఆయన సమాజానికి చేసిన సేవలు మరువలేనివి ఆయన అప్పటి ప్రభుత్వాలతో పోరాడి ప్రజలకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించారు. ఆయన ఒక్కడు ఒకవైపు ప్రభుత్వం మొత్తం ఒకవైపు అన్నట్లు ప్రజలను చైతన్య పరుస్తూ ఉద్యమమే స్ఫూర్తిగా ముందుకెళుతూ ప్రభుత్వ తప్పులను ఎత్తి చూపెడుతూ నిక్కచ్చిగా సమాధానాలు చెబుతూ ప్రజలకు సేవ చేశారు అలాంటి మహోన్నతమైన వ్యక్తి సేవలను గుర్తు చేసుకుంటూ శనివారం ఆయన వర్ధంతి సందర్భంగా ఆయన స్వగ్రామంలోని ఆయన స్మారక స్తూపం దగ్గర చిన్న తాండ్రపాడు లో వారు ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సుందర్ రాజారావు, సుధాకర్ గౌడ్, సత్యన్న, మహేష్, ప్రకాష్, రంగన్న, నాగన్న, నాయుడు, ప్రవీణ్, సీతారాముడు తదితరులు ఉన్నారు.

## గుర్తు తెలియని వ్యక్తి మృతుదేహం లభ్యం



**చిన్నంబావి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం వెల్లగొండ గ్రామ శివారులో శనివారం గుర్తు తెలియని మృతదేహం లభ్యం అయింది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం వెల్లగొండ గ్రామ శివారులోని బిటి రోడ్డు పక్కన ఉన్న గుంతలో గుర్తు తెలియని వ్యక్తి మృత దేహాన్ని వాహన దారులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. వనపర్తి సీఐ కృష్ణయ్య వీపనగండ్ల ఎస్సై రాణి, చిన్నంబావి ఏ ఎస్సై రమేష్, రైటర్ పురెందర్, నర్సన్ గౌడ్ సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. మృతుని వయస్సు సుమారు 28 నుండి 33 ఏళ్ల మధ్య ఉంటుందని, మృతుడికి సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని తెలిపారు.

## మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనాలు పంపిణీ చేయాలి : డిపిఓ. సురేష్ కుమార్



**అమరచింత మేజర్ న్యూస్ :** మండల పరిధిలో పామిరెడ్డి పల్లె సమీపంలో ఉన్న కేజీబీవీ పాఠశాల విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనాలు పంపిణీ చేయాలని డిపిఓ సురేష్ కుమార్ అధికారులకు ఆదేశించారు. శనివారం డిపిఓ సురేష్ కుమార్ కేజీబీవీ పాఠశాలను సందర్శించి పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాలను అందించాలని ఉపాధ్యాయులకు ఆయన ఆదేశించారు. పాఠశాలలోని వంట గదిని, స్టోర్‌రూమ్‌లోని బిరియాని, కూరగాయలను సురేష్ కుమార్ పరిశీలించారు. విద్యార్థులందరూ మంచిగా చదువుకొని ఉన్నతమైన చదువులను అభ్యసించాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంఈఓ భాస్కర్ సింగ్, కేజీబీవీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### తెలంగాణ చెరుకు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా జిఎస్. గోపి



**అమరచింత, మేజర్ న్యూస్:** తెలంగాణ చెరుకు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా జిఎస్. గోపి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. శనివారం ఖమ్మం జిల్లా మల్లేపల్లి గ్రామంలో బి కే ఆర్ ఫంక్షన్ హాల్ లో జరిగిన చెరుకు రైతు సంఘం రాష్ట్ర సదస్సులో అమరచింత మున్సిపాలిటీ వైస్ చైర్మన్ జిఎస్ గోపి ని ఎన్నుకున్నట్లు సిపిఎం పార్టీ జిల్లా నాయకులు ఆర్ ఎన్. రమేష్, అజయ్ లు తెలిపారు. ఉమ్మడి జిల్లాలోని కృష్ణవేణి చెరుకు ఫ్యాక్టరీ లో చెరుకు రైతుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన తెలంగాణ చెరుకు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిఎస్ గోపి అన్నారు. చెరుకు రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా జిఎస్ గోపి ఎన్నికైన సందర్భంగా సిపిఎం పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## మెగా కంపెనీ చేతిలో బలి అయిన తనగల రహదారి



**ఆలంపూర్ మేజర్ న్యూస్ :** రహదారిలో తిరిగే వేలాది మందికి శ్వాస కోసం అలర్జీ చర్మ వ్యాధి మరెన్నో వ్యాధులు తప్పవంటున్న వైద్యులు. ఉదయం నాలుగు గంటలు సాయంత్రం నాలుగు గంటలు విపరీతమైన దుమ్ము. జిల్లా ఉన్నత అధికారులకు ప్రజా ప్రతినిధులకు ప్రతిపక్షాలకు మా కష్టాలు పట్టవా అని ఆగ్రహిస్తున్న కిష్టాపురం.తనగల. పచ్చర్ల ,మాన్ దొడ్డి, చిన్నధన్వాడ ,పెద్ద ధన్వాడ, గ్రామ ప్రజలు. జోగులాంబ గద్వాల జిల్లా అయిజ వడ్డేపల్లి మండలాల గ్రామాలు వెంకటాపురం స్టేజి నుండి తనగల వరకు ఫోర్ వీలర్ వెహికల్ పోయిందంటే విపరీతమైన దుమ్ముతో రోడ్డు కప్పుకుంటుంది. ప్రభుత్వ ఉన్నత అధికారులు ప్రజాప్రతినిధులు మెగా కంపెనీతో బీటి రోడ్డు ఏర్పాటు చేయాలని లేని పక్షంలో తీవ్రమైన ఆందోళనకు దిగుతామని ఆ గ్రామాల ప్రజలు హెచ్చరిస్తున్నారు.

### ఘనంగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జయంతి వేడుకలు



**ఐజ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణంలో శనివారం రోజు మాజీ ఐపీఎస్ టిఆర్ఎస్ నాయకుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలను వారి టీం మరియు టిఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి పెద్ద ఎత్తున నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన సందర్భంగా కేక్ కట్ చేయడం ఆయన ఆయన గురుకులాల సెక్రటరీగా ఉన్నప్పుడు చేసిన సేవలను వాటన్నిటిని మరియొకసారి గుర్తు చేసుకోవడం ఈ సందర్భంగా చాలా ఆనందాన్ని ఇచ్చింది, సమాజంలో ఆయన చేసిన మేలు బలహీన వర్గాలకు ఆయన చేసిన మేలు వీటన్నిటిని గుర్తు చేసుకుంటూ ఆయన జన్మదినం వేడుకలను జరుపుకోవడం చాలా సంతోషకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆర్ఎస్పీ టీం ఆనందరాజు హనుమన్న ధనుంజయ బుడ్డన్న లోకరాజు దానియేలు హనుమన్న మరియు టిఆర్ఎస్ కార్యకర్తలు ఉన్నారు.

## నేడు విద్యుత్ అంతరాయం

**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** పట్టణం కేంద్రంలో సివిల్ -1 , వి.ఐ.పి. ఫీడర్, చిల్డ్రన్ ఆసుపత్రి ఫీడర్ లో మరమ్మత్తు పనుల కారణంగా ఆదివారం ఉదయం 11 నుండి 2 గంటల వరకు విద్యుత్ అంతరాయం ఉంటుందని ఏఈ మహేష్ గౌడ్ ఓ ప్రకటనలో తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు, రైతులు ఈ అంతరాయానికి సహకరించాలని ఏఈ కోరారు.

## డిసెంబర్1 మాలల సింహగర్జన



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** ఎస్సీవర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నవాబుపేట్ మండల అధ్యక్షుడు బ్యాగరి రమేష్ కోఆర్డినేటర్ కావలి రాములు ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో డిసెంబర్1న హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్లో జరిగే"మాలల సింహ గర్జన"గోడ పత్రికను విడుదల చేశారు.ముఖ్యఅతిథులుగా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఉమ్మడి జిల్లా కో కన్వీనర్ ఎడ్ల కృష్ణయ్య,మహబూబ్ నగర్ జిల్లాఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి కన్వీనర్ కారుకొండ గ్రామానికి చెందిన కావలి రమేష్ లు హాజరై మాట్లాడుతూ,డిసెంబర్1న జరిగే మాలల సింహగర్జనను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న మాలలు అధిక సంఖ్యలో పాల్గొని సభను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో,యన్మన్ గండ్ల నరసింహులు, చౌడూర్ మాజీ సర్పంచ్ వెంకటేష్, ఇప్పటూర్ మాధవులు, కొల్లూరు రాములు,పోమాల్ నర్సింలు, సాయిబాబా, కావలి హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

### శివసేన రెడ్డిని సన్మానించిన మండల యూత్ కాంగ్రెస్ నాయకులు.



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** శ్రీరంగాపూర్ మండలం యువ కాంగ్రెస్ నాయకులు ఎర్రవల్లి గ్రామంలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి ఓపెన్ టు ఆల్ క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు మ్యాచ్ అనంతరం ప్రైజ్ మనీ మరియు ట్రోఫిని అందజేయడానికి విచ్చేసిన తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ మరియు తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు కొత్త కాపు శివసేన రెడ్డి మరియు యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు దీపక్ ప్రజ్ఞని వనపర్తి జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు గంగాధర్ యాదవ్ కలిసి వారినీ సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాయి నందన్,శివ నందన్,పర్శ రాముడు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు సైబర్ నేరాల నుండి అప్రమత్తంగా ఉండాలి.

### - ఎస్సై వెంకటేశ్వర్లు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలో ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో నారాయణపేట పోలీసులు ప్రజలకు సైబర్ నేరాలు, గంజాయి డ్రగ్స్, మద్యం వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి. బాల్యవివాహాలు, వాహనాలు నడిపే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బాల కార్మిక వ్యవస్థ, సీసీ కెమెరాల ఉపయోగం మొదలగు పలు సామాజిక అంశాలపై నారాయణపేట పోలీసులు ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... ప్రజలు సైబర్ నేరగాళ్లు చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని లాటరీ తగిలిందని, తక్కువడికి లోన్ ఇస్తామని, గిఫ్ట్ ప్యాక్ లు వచ్చినాయి అని, తక్కువ రేట్ కి వాహనాలు దొరుకుతాయని, ఎవరైనా పై అధికారి వాట్సాప్ డీపీ పెట్టుకుని వాట్సాప్ లో మెసేజ్ చేసి డబ్బులు పంపమని అడిగితే పంపరాదు అని, మొబైల్ ఫోన్లో బ్లూ లింక్స్ ఓపెన్ చేయరాదని, ఎవరైనా ఓటీపీలు అడిగితే చెప్పరాదని మొదలగు మోసపూరిత ఆశలకు గురికాకుండా అప్రమత్తంగా ఉండాలని అనుకోకుండా సైబర్ నేరానికి గురైతే 1930 టోల్ ఫ్రీ నెంబర్ కు కాల్ చేసి ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఆంజనేయులు, హెచ్ సి నారాయణ, కానిస్టేబుల్స్ సంతోష్, సృజన, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుడు అదృశ్యం కేసు నమోదు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని చారకొండ మండలం తుర్కలపల్లి గ్రామానికి చెందిన పార్వతం రంగయ్య 65 అదృశ్యం కావడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై మాధవరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఎస్సై తెలిపిన వివరాలు బుడగ కులానికి చెందిన పార్వతం రంగయ్య ఈనెల 20న ఉదయం 9 గంటలకు తన స్వగ్రామం తుర్కలపల్లి నుండి కల్వకుర్తి కోర్టుకు పని నిమిత్తం వెళ్లి తిరిగి ఇంటికి రాకపోవడంతో కొడుకు పుల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేయడం జరిగిందనని ఎస్సై మాధవరెడ్డి పేర్కొన్నారు.

## పెన్షన్ పొందుతున్న జర్నలిస్టు ల కుటుంబ సభ్యులు లైఫ్ సర్టిఫికెట్స్ ను సమర్పించాలి..

### జిల్లా పౌర సంబంధాల అధికారి.. పి సీతారాం..



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** జర్నలిస్టుల కుటుంబాల్లో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు సంక్షేమ నిధి నుండి పెన్షన్ పొందుతున్న పెన్షన్ దారులు లైఫ్ సర్టిఫికెట్ సమర్పించాల్సిందిగా జిల్లా పౌర సంబంధాల అధికారి పి. సీతారాం నేడొక ప్రకటనలో తెలిపారు.ప్రతి సంవత్సరం ఇవ్వాల్సిన లైఫ్ సర్టిఫికెట్ నవంబర్ 30 లోపు పెన్షన్ దారులు స్వయంగా జిల్లా పౌర సంబంధాల అధికారి ముందుకు వస్తె అక్కడే లైఫ్ సర్టిఫికెట్ జారి చేయడం జరుగుతుందనీ, సకాలంలో లైఫ్ సర్టిఫికెట్ ఇవ్వని వారి పెన్షన్ నిలుపుదల చేసే అవకాశం ఉన్నందున జిల్లాలోని జర్నలిస్టు పెన్షన్ దారులు సకాలంలో లైఫ్ సర్టిఫికెట్ సనర్పించాల్సిందిగా తెలియజేసినారు.

## వ్యక్తి దారుణ హత్య కేసు నమోదు - సీఐ కనకయ్య





**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తన మాట వినలేదనే నేపంతో కట్టుకున్న భర్తను అతి కిరాతకంగా హత్య చేసిన సంఘటన మండలంలో చోటుచేసుకుంది నాగర్ కర్నూల్ సీఐ కనకయ్య అందించిన వివరాల ప్రకారం మండల పరిధిలోని వట్టిపల్లి గ్రామానికి చెందిన మూడింట్ల ఈశ్వరయ్యను(56) భార్య ఎల్లమ్మ బామ్మర్ది బాలస్వామి, పెద్ద కూతురు స్వాతి, అల్లుడు మల్లేష్, మరదలు ఆశమ్మ లు కలిసి శుక్రవారం అర్ధరాత్రి విచక్షణారహితంగా ఈశ్వరయ్యను గొడ్డళ్లతో నరికి అతి దారుణంగా హత్య చేసినట్లు సీఐ తెలిపారు. గ్రామంలో సర్వే నెంబర్ 300 లో మృతునికి 2 ఎకరాల 14 గుంటల పొలం ఉండడంతో ఆ పొలాన్ని అమ్మి ఇల్లు కట్టుకునేందుకు తన ముగ్గురి కూతుళ్లకు పెళ్లి చేసేందుకు మృతుడు ప్రయత్నించగా మృతుని భార్య, బామ్మర్ది పెద్దకూతురు అల్లుడు ఒప్పుకోక ఈశ్వరయ్య పై కోపం పెంచుకొని హత్యకు. పాల్పడినట్లు సిఐ కనకయ్య తెలిపారు మృతుని చెల్లెలు నిర్మల ఇచ్చిన ఫిర్యాదు పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ కనకయ్య తెలిపారు. వ్యక్తి దారుణ హత్యతో గ్రామంలో విషాదఛయాలు అలముకున్నాయి.

## రైతన్నను రాజు చేయడమే ప్రభుత్వ లక్ష్యం....

### పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్....



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** రైతన్నను రాజు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మెంబర్ ఠాకూర్ బాలాజీ సింగ్ అన్నారు. శనివారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బాలాజీ సింగ్ మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు, మద్దతు ధరతో పాటు ఐదువందల బోనస్ రైతుల అకౌంట్లో జమ చేస్తుందన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం మాట ఇస్తే మడమతిప్పదని ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు, బిఆర్ఎస్ పాలనలో రైతులను ఆగం చేశారని మండిపడ్డారు, రైతుల పక్షపాతి ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్నారు, ఈ కార్యక్రమంలో నాయకులు ఆనంద్ కుమార్, రవీందర్, ఎజాస్, కుడుముల చంద్రకాంత్ రెడ్డి, పడకంటి వెంకటేష్, దుండ సురేష్, ఆంజనేయులు, రేష్మ బేగం, మహిళా సంఘాల సభ్యులు, రైతులు, వ్యాపారులు తదితరులు ఉన్నారు.

## ఘనంగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు...



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి మండల పరిధిలోని తర్నికల్ గ్రామ ప్రభుత్వ పాఠశాలలో మాజీ ఐపీఎస్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులతో కేక్ కట్ చేసి చాక్లెట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వర్కాలా దేవయ్య, తాళ్ల సురేష్ గౌడ్, నర్సింహా, వర్కాలా పరుశరాములు, బచ్చలకూర అభినేష్, మబ్బు భాను, బచ్చలకూర మహేష్, అంజి, అజయ్, ఉమేష్ కుమార్, ఆదిత్య, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

## వసతి గృహాలకు సరఫరా చేసే బియ్యం. కూరగాయలు ఇతర ఆహార పదార్థాలు నాణ్యతగా ఉండాలి...





**- విద్యార్థులు మేస్ కమిటీలను ఏర్పాటు చేసుకోవాలి..**

**- నాణ్యత లేని సరుకులను వాపస్ చేయండి.. జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి**

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వసతి గృహాలకు సరఫరా అయ్యే బియ్యం, కూరగాయలు, ఇతర ఆహార పదార్థాలు నాణ్యత లేకుంటే తిరిగి పంపించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం ఉదయం వనపర్తి పట్టణంలోని గిరిజన సంక్షేమ కళాశాల వసతి గృహాన్ని, ఐజయ్య కాలనీలోని ప్రభుత్వ షెడ్యూల్డు కులముల బాలుర వసతి గృహం, కలశాల వసతి గృహాలను సందర్శించారు. ప్రతి వసతి గృహంలో బాధ్యత గల ఫుడ్ సూపర్వైజర్, విద్యార్థుల మెస్ కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పిల్లలకు వండిపెట్టే బియ్యం, కూరగాయలు, ఇతర ఆహార పదార్థాల నాణ్యతను కలక్టర్ పరిశీలించారు. ఆహార పదార్థాలు వచ్చినప్పుడు మెస్ కమిటీ సభ్యుల సంతకాలు రిజిస్టర్లో తీసుకోవాలని, నాణ్యత విషయంలో రాజి పడొద్దన్నారు. బియ్యం కానీ కూరగాయలు బాగు లేకుంటే తిరిగి పంపించాలని సూచించారు. పిల్లలకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం పెట్టాలని, ప్లేట్లు, చేతులు శుభ్రంగా సబ్బుతో కడుక్కునే విధంగా సిబ్బంది పర్యవేక్షణ చేయాలని సూచించారు. స్టాక్ రిజిస్టర్, డైలి రిజిస్టరు ఖచ్చితంగా నిర్వహించాలని వాటిలో ఫుడ్ సూపర్వైజర్ తో పాటు మెస్ కమిటీ సభ్యుల సంతకాలు ఉండాలని ఆదేశించారు. రిజిస్టర్ల నిర్వహణ సరిగ్గా లేకపోవడం పై కలక్టర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. భోజనం ఫిల్టర్ నీళ్ళతో ఒకసారి కడిగి వండాలని శుభ్రత విషయాల్లో జాగ్రత్తలు పాటించాలన్నారు. ఆహార నాణ్యత బాధ్యతను ఫుడ్ సూపర్వైజర్ చూసుకోవాలని, తేడా వస్తె బాధ్యత వహించాలని ఆదేశించారు.ఎస్సి బాలుర కళాశాల వసతి గృహ విద్యార్థులతో కలెక్టర్ మాట్లాడారు. ఏమైనా సమస్యలు ఉన్నాయా, భోజనం బాగుంటుందా అని విద్యార్థులతో ఆరా తీశారు. భోజనం బాగుందని, భోజనశాల లేకపోవడం వల్ల ఆరుబయట భోజనం చేయాల్సి వస్తుందని కలక్టర్ దృష్టికి తెచ్చారు. స్పందించిన కలక్టర్ ప్రతిపాదనలు సిద్ధం చేసి ఇవ్వాలని సూచించారు. తహసిల్దార్ రమేష్ రెడ్డి, డి.సి. ఒ. తిరుపతయ్య, మన్నాన్, ప్రిన్సిపాల్, హాస్టల్ వార్డెన్ రాజు తదితరులు కలక్టర్ వెంట ఉన్నారు.

## విజయవంతమైన ఉచిత మెగా వైద్య శిబిరం





**చారకొండ: మేజర్ న్యూస్ :** మండలంలోని జూపల్లి గ్రామానికి చెందిన వెల్దండ పీఏసీఎస్ చైర్మన్ జూపల్లి బాస్కర్ రావు ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్యశిబిరం విజయవంతమైంది. హైదరాబాద్ లోని కేర్ ఆసుపత్రికి చెందిన వైద్యులు జనరల్ ఫిజిషియన్ డాక్టర్ దక్షాయణి, కార్డియాలజిస్ట్ డాక్టర్ వినోద్ కుమార్, న్యూరో ఫిజిషియన్ డాక్టర్ ఆపాన్ లు వైద్యశిబిరంలో పాల్గొని రోగులకు బీపీ, షుగర్, టూడికో, ఈసీజీ ఇతర వైద్య పరిక్షలు చేశారు. పీఏసీఎస్ చైర్మన్ జూపల్లి: బాస్కర్ రావు వైద్య శిబిరాన్ని ప్రారంభించి రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వెల్దండ పిఎసిఎస్ చైర్మన్ జూపల్లి భాస్కర్ రావు మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించేందును. సేవా భావంతో మెగా వైద్య శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. వైద్యశిబిరంలో 1,500 ల మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేయడం జరిగిందని అన్నారు. నంతరం రోగులకు అన్నధానం కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుండె విజేందర్ గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ జెల్ల గురువయ్యగౌడ్, డీసీసీ ఉపాధ్యక్షుడు జూపల్లి వెంకటయ్యయాదవ్, అచ్చంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండె వెంకట్ గౌడ్, కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరక్టర్ ముస్తవముజుబాయి. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ మండల అధ్యక్షులు జమ్మికింది బాల్ రామ్ గౌడ్, ఎదిరే రవిందర్, గజ్జె వెంకటయ్య గౌడ్, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు గజ్జె యాదయ్యగౌడ్, మాజీ సర్పంచులు ఆంగోత్ సరేష్ నాయక్, సాయికుమార్, రవిందర్ రెడ్డి, మహేష్ మాజీ ఎంపీటీసీ గ్యార లక్ష్మణ్ జైపాల్, శ్రీపతిరావు, జేసీబీ వెంకటయ్యగౌడ్, కమలాకర్ రావు ,ఆరేళ్ల పర్వతాలుగౌడ్, గ్రామీణ వైద్యులు ప్రతాప్ గౌడ్ హరినాథ్, సీహెచ్ సత్యం, సీహెచ్ శ్రీనివాసులు, పెద్దులు, రాంబాబు, బాల్ రాజు, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## మహారాష్ట్ర 2024 ఎన్నికల ఫలితాలలో బిజెపి గెలుపు



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మిడ్జిల్ మండల కేంద్రంలో బాణసంచాలు పేల్చి సంబరాలు చేసుకున్న బిజెపి నాయకులు యువమోర్చా జిల్లా అధ్యక్షులు పల్లె తిరుపతి ఈ సందర్భంగా పల్లె తిరుపతి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మోసపు వాగ్దానాలను, దుర్మార్గాలను తిప్పి కొట్టి మహారాష్ట్ర గొప్పగా అభివృద్ధి చెందాలంటే, రాష్ట్రం సురక్షితంగా, సుభిక్షంగా ఉండాలంటే భారతీయ జనతా పార్టీ నాయకత్వంతోనే సాధ్యమని భావించి గొప్ప మెజారిటీతో గెలిపించిన మహారాష్ట్ర ప్రజానీకానికి తెలంగాణ తరఫున అభినందనలు తెలియజేస్తున్నాను. హిమాచల్ ప్రదేశ్ లో ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి చివరికి జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితుల్లో రాష్ట్రాన్ని దివాల తీయించారు. గొప్పగా ఎదుగుతున్న కర్ణాటక రాష్ట్రంలో కూడా అనేక రకాల హామీలు ఇచ్చి మోసం చేసి కర్ణాటకను భ్రష్టు పట్టించి బిచ్చం ఎత్తుకునే పరిస్థితికి తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీ. తెలంగాణ రాష్ట్రంలో కూడా ఆరు గ్యారెంటీలు 66 హామీలు ఇచ్చి అందులో ఒకటో రెండో అమలు చేసి దేశమంతా కూడా హామీలు అమలు చేసే పార్టీ అని పేపర్లో యాడ్స్ ఇచ్చి ప్రజలను వంచించే ప్రయత్నం చేశారు. రేవంత్ రెడ్డి వారి నాయకులు మహారాష్ట్ర పోయి ప్రచారం చేశారు. కానీ కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుందని భావించి, మహారాష్ట్ర ప్రజలు తమ చైతన్యాన్ని, లౌక్యాన్ని చూపించి భారతీయ జనతా పార్టీని గొప్ప మెజారిటీతో గెలిపించారు. ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు నరేష్ నాయక్ సీనియర్ నాయకుడు వెంకటేశ్వర రెడ్డి నాయకులు రమేష్ గౌడ్, బాలు ,పట్నం జంగయ్య, విష్ణు, సతీష్, జంగయ్య, వడ్డె శేఖర్, సురేష్, కుమారస్వామి, దేవేందర్ ,రాము అరవింద్ యాదయ్య,మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పాడి సంపదను స్వేచ్ఛ పాలి పెంచడానికే సదర్ ఉత్సవాలు

**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** పాడి,స్వేచ్ఛ పాల సంపదను పెంచడానికి, ప్రజల్లో అవగాహన తీసుకువచ్చేందుకు సదర్ ఉత్సవాలను నిర్వహిస్తున్నామని సదర్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు బాలప్ప యాదవ్, కన్వీనర్ రఘువీర్ యాదవ్ లు తెలిపారు. ఈనెల 25వ తేదీన నారాయణపేట జిల్లా కేంద్రంలో సదర్ ఉత్సవాలను నిర్వహిస్తున్న సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. మాట్లాడుతూ సదర్ ను ప్రభుత్వం తరపున నిర్వహించాలని ఎన్నో ఏళ్లుగా పోరాడుతున్న ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అవకాశము కల్పించడంతో హైదరాబాద్ కు దీటుగా ఈ ఉత్సవాలను నిర్వహించ డానికి ఏర్పాటు చేస్తున్నా మని తెలిపారు. ఉత్సవాలు తెలంగాణ రాష్ట్రంలో 1946 నుంచిప్రారంభమయ్యాయని పేర్కొన్నారు. ఈ సదర్ ఉత్సవాలలో భాగంగా 25వ తేదీ మధ్యాహ్నం మూడు న్నర గంటలకు భారం భావి నుండి గోపూజ నిర్వహించి ప్రత్యేకంగా హైదరాబాద్ నుంచి తీసుకువచ్చిన దున్నలతో ఊరేగింపు నిర్వహిస్తామని తెలిపారు. వీరసావర్కర్ చౌరస్తాలో దున్నలతో దున్నాల సయ్యాట కార్యక్రమం ఉంటుందన్నారు. అనంతరం జరిగే సభకు రాష్ట్ర యాదవ సంఘం నాయకులు భక్తుల బాబురావు యాదవ్, అశోక్ యాదవ్, ఎడ్ల హరిబాబు యాదవ్ తో పాటు రాజ్యసభ ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు పర్నిక రెడ్డి, వాకిటి శ్రీహరి, కొడంగల్ కాంగ్రెస్ ఇంచార్జ్ తిరుపతిరెడ్డి, ఎమ్మెల్సీ లు ఏవిఎన్ రెడ్డి, వాణి , మాజీ ఎంఎల్ఏ లు, 3 మున్సిపల్ చైర్పర్సన్లు, ప్రజాప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులుహాజరవుతున్నారని, సదర్ ఉత్సవాలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ నిషేధిత గుట్కా ప్యాకెట్ల పట్టివేత : యస్ ఐ 2 ఆచారి



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలో వేరు వేరుగా మూడు చోట్ల ప్రభుత్వ నిషేధిత అంబర్ జర్ధ గుట్కా ప్యాకెట్లను టాస్క్ ఫోర్స్, మక్తల్ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించి గుట్కా ప్యాకెట్లను పట్టుకొని పోలీస్ స్టేషన్ కు తరలించి విచారించగా వారి వివరాలు రంగనాథ్ %ం/శీ% విజయ్ కుమార్ మక్తల్ శివారులో పట్టుకొన్నారు. వాటి విలువ 13,280/ఇందూరు గురుస్వామి %ం/శీ% వీరన్న శెట్టి మక్తల్ శివారులో పట్టుకొన్నారు. గుట్కాల విలువ 7175/రూ.యల్.నరసింహ స్వామి సంగబండ రోడ్ లో, గుట్కల విలువ 7,585/ రూ.ఈ సందర్భంగా యస్.ఐ 2 ఆచారి మాట్లాడుతూ... ప్రభుత్వం నిషేధించిన గుట్కా ప్యాకెట్లను మక్తల్ కు తీసుకువస్తున్న సమయంలో మొత్తం ముగ్గరి వద్ద 28,040/ రు. గుట్కాలు పట్టుకొని ముగ్గురు వ్యక్తులపై కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు. మక్తల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా అక్రమంగా ప్రభుత్వ నిషేధిత గుట్కా ప్యాకెట్లను నిల్వ ఉంచిన ప్రజలకు అమ్మిన రవాణా చేసిన అట్టి వ్యక్తులపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్ఐ హెచ్చరించారు.

## జిల్లా ప్రధాన కార్యదర్శిగా చిరంజీవి వెంకటరమణ ఎన్నిక



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శిగా చిరంజీవి వెంకటరమణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం జిల్లా కేంద్రంలో ఈ ఎన్నిక నిర్వహించడం జరిగిందని చిరంజీవి వెంకట్ రమణ తెలిపారు, కల్వకుర్తి మండలం మార్చాల జిల్లా పరిషత్ ప్రధాన ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న వెంకటరమణ ప్రధాన కార్యదర్శిగా ఎన్నుకోవడం పట్ల ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు, ఉపాధ్యాయుల సమస్యలపై నిరంతరం పోరాడుతు ప్రభుత్వ పాఠశాల బలోపేతానికి, నాణ్యమైన విద్యను అందించుటకు కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## అంత్యక్రియలకు రాఘవేందర్ నాయక్ సహాయం



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** రాజాపూర్ మండలంలోని సింగమ్మగూడ తాండ గ్రామపంచాయతీకి చెందిన సభావత్ జంకు భర్త గోపాల్ మరణించారు. ఈ విషయం తెలుసుకున్న యువ నాయకులు రాఘవేందర్ నాయక్ మృతికి సంతాపం తెలియజేసి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసి సునీత శ్రీనివాస్ నాయక్, మండల కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు గోపాల్ నాయక్, రాములు నాయక్, నార్య నాయక్, గోపాల్ నాయక్, వార్డ్ మెంబర్స్ సేవ్య నాయక్, రాధాకృష్ణ నాయక్, బాబ్య నాయక్, రెడ్డి నాయక్, బాబ్య నాయక్, రఘు నాయక్, పెంట్యా నాయక్, లక్ష్మణ్ నాయక్,రెడ్య నాయక్, హాతీరామ్, హన్మంతు, గణేష్, శివ, సురేష్, పాండు, గ్రామస్తులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్ :** మహమ్మదాబాద్ మండల పరిధిలోని నంచర్ల గ్రామంలో స్వయం పరిపాలన దినోత్సవం పురస్కరించుకొని చైతన్య విద్యానికేతన్ స్కూల్ ప్రధానోపాధ్యాయులు బాల్ రెడ్డి. బాలల దినోత్సవం సందర్భంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించుకోవడం జరిగింది విద్యార్థులే ఉపాధ్యాయులు విద్య బోధన చేసి జీవితంలో విలువైన అనుభవాన్ని పొందిన సందర్భం ఉపాధ్యాయులన విద్యార్థులు మాట్లాడుతూ తమ గౌరవ ప్రధానమైన ఉపాధ్యాయుల స్థానంలో ఉండి అనేది జీవితంలో మర్చిపోలేని అనుభవం అని ఉపాధ్యాయులకు విద్యార్థుల పట్ల ఎంతో అంకితభావం ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఒక్క రోజు విద్యా బోధన చేయడానికి తామెంతో శ్రమ పడ్డామని ఈ అనుభవాన్ని పొందడం చాలా సంతోషాన్నిచ్చిందని అదేవిధంగా బాధ్యతలను నేర్పిందని చెప్పారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల్ రెడ్డి. శ్రీధర్. లక్ష్మి గాయత్రి. కృష్ణవేణి. గణేష్. మోహిత్. అభిలాష్. శరితర్ష. వెంకటేష్. అవంతిక. సోను. పల్లవి. జోయ. విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్వే వివరాలు ఆన్లైన్లో నమోదు ఎంపీడీవో ఇసాక్ హుసేన్



**చారకొండ: మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం దేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివాలరాలను ఆన్లైన్లో నమోదు చేస్తున్నట్లు ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఆన్లైన్లో నమోదు చేస్తున్న సర్వే వివరాలను ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్ పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుత గ్రామాల్లో ఎన్యూమరేటర్లు నిర్వహించిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే వివరాలను ఎలాంటి తప్పులు లేకుండా పకడ్బందిగా ఆన్లైన్లో నమోదు చేయాలని ఆపరేటర్లకు ఎంపీడీవో ఇసాక్ హుస్సేన్ సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం బాలచందర్, ఎస్ఆర్ఆజీఎస్ ఈసీ రవి, ఆపరేటర్లు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి కూటమి విజయంతో కల్వకుర్తి బిజెపి నాయకుల సంబరాలు.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మహారాష్ట్రలో బిజెపి కూటమి భారీ విజయం సాధించడంతో శనివారం కల్వకుర్తి భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో బిజెపి నాయకులు మిఠాయిలు పంచి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు బోడ నరసింహ మాట్లాడుతూ మహారాష్ట్రలో మరోసారి బిజెపి కూటమిని రాష్ట్ర ప్రజలు బ్రహ్మరథం పట్టి భారీ ఆదిత్యంతో ఎమ్మెల్యేలను గెలిపించినందుకు మరాఠా ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు, దేశంలో నరేంద్ర మోడీ ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నందునే దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా బిజెపి విజయం సాధిస్తుందని, దేశంలో కాంగ్రెస్ ను ప్రజలు ఇక్కడ ఎన్నికలు జరిగినా బహిష్కరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు నీరుకంటి రాఘవేందర్ గౌడ్, బిజెపి నాయకులు పాలకుర్ల రవి గౌడ్, వివేకానంద్, నరేష్ గౌడ్, బావిదేవ్, గంగాధర్, శ్రీధర్, అరవింద్ రెడ్డి, శ్రీను గౌడ్, మహేష్ తదితరులు తదితరులు ఉన్నారు.

## బిజెపి కూటమి విజయంతో తెలకపల్లి బిజెపి నాయకుల సంబరాలు

**తెలకపల్లి మేజర్ న్యూస్ :** మహారాష్ట్రలో బిజెపి కూటమి భారీ విజయం సాధించడంతో శనివారం తెలకపల్లి మండల కేంద్రంలోని నెహ్రూచౌరస్తాలో బిజెపి నాయకులు మిఠాయిలు పంచి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిస్తాన్ మోర్చా అధ్యక్షుడు రమణారెడ్డి మాట్లాడుతూ మహారాష్ట్రలో మరోసారి బిజెపి కూటమిని రాష్ట్ర ప్రజలు బ్రహ్మరథం పట్టి భారీ ఆదిత్యంతో ఎమ్మెల్యేలను గెలిపించినందుకు ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు, దేశంలో నరేంద్ర మోడీ ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నందునే దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా బిజెపి విజయం సాధిస్తుందని, దేశంలో కాంగ్రెస్ ను ప్రజలు ఇక్కడ ఎన్నికలు జరిగినా బహిష్కరిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు గన్నోజు నాగేంద్ర చారి జిల్లా అధికార ప్రతినిధి కొత్తపల్లి రవికుమార్ రెడ్డి సీనియర్ నాయకులు కృష్ణయ్య చిన్నారెడ్డి అనిల్ రావు ఎస్ సి మోర్చా మండల అధ్యక్షులు గోపాల్ చందు రాజు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మొగిలి దుర్గాప్రసాద్, జిల్లా ఉపాధ్యక్షులు నీరుకంటి రాఘవేందర్ గౌడ్, బిజెపి నాయకులు పాలకుర్ల రవి గౌడ్, వివేకానంద్, నరేష్ గౌడ్, బావిదేవ్, గంగాధర్, శ్రీధర్, అరవింద్ రెడ్డి, శ్రీను గౌడ్, మహేష్ తదితరులు తదితరులు ఉన్నారు.

## పేటలో జరిగిన మహారాష్ట్ర లో బీజేపీ గెలుపు సంబరాలు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రం లో శనివారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మహారాష్ట్రలో బీజేపీ అధికారం రావడం పట్ల హర్షం వ్యక్తంచేశారు. ఈ సంధర్భంగా బీజేపీ పార్టీ రాష్ట నాయకులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమంలో జాతీయ న్యాయ సలహాదారులు రఘువీర్ యాదవ్ జిల్లా అధ్యక్షులు పడకుల శ్రీనివాస్, లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ బిజెపి యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి జిల్లా టౌన్ బిల్డర్ వెంకట్రాములు రఘురామయ్య గౌడ్ మిర్చి వెంకటయ్య అప్పిరెడ్డిపల్లి రాము కమలాపురం శ్రీనివాస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పేటలో జరిగిన మహారాష్ట్ర బీజేపీ గెలుపు సంబరాలు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రం లో శనివారం భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో మహారాష్ట్రలో బీజేపీ అధికారం రావడం పట్ల హర్షం వ్యక్తంచేశారు. ఈ సంధర్భంగా బీజేపీ పార్టీ రాష్ట నాయకులు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో తెలంగాణలో కూడా భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఇట్టి కార్యక్రమంలో జాతీయ న్యాయ సలహాదారులు రఘువీర్ యాదవ్ జిల్లా అధ్యక్షులు పడకుల శ్రీనివాస్, లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ బిజెపి యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి జిల్లా టౌన్ బిల్డర్ వెంకట్రాములు రఘురామయ్య గౌడ్ మిర్చి వెంకటయ్య అప్పిరెడ్డిపల్లి రాము కమలాపురం శ్రీనివాస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి గెలుపు



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గెలుపొందిన సందర్భంగా మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో బిజెపి పార్టీ నాయకులు బాణసంచా, పటాసులు కాలుస్తూ మిఠాయిలు పంచారు. కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు రమణ రెడ్డి, మండల అధ్యక్షులు గన్నోజు నరేంద్ర చారి, జిల్లా అధికార ప్రతినిధి కొత్తపల్లి రవికుమార్ రెడ్డి, సీనియర్ నాయకులు కృష్ణయ్య, చిన్నారెడ్డి, అనిల్ రావు, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు గోపాస్ చందు, రాజు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మహారాష్ట్రలో బీజేపీ గెలుపుపై సంబరాలు



**కోస్గి మేజర్ న్యూస్:** మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అధికార మహాయుతి కూటమి విజయం ప్రజల విజయమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రతాప్ రెడ్డి,బీజేపీ నాయకులు బంటు రమేష్ లు అన్నారు.శనివారం నాడు స్థానిక శివాజీ చౌరస్తాలో మహాయుతి కూటమి విజయం సాధించడం పట్ల బాణసంచాలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు.అనంతరం వారు మాట్లాడుతూ మహారాష్ట్రలో జరిగిన ఎన్నికల్లో ఆరాష్ట్ర ప్రజలు మహాయుతి కూటమికి స్పష్టమైన మెజార్టీ ఇచ్చి బీజేపీకి నమ్మకాన్ని ఇచ్చారని అన్నారు. పార్లమెంట్ ఎన్నికలో సాధ్యం కాని ఉచిత హామీలు ప్రకటించి ఎన్నికల్లో గెలిచిన కాంగ్రెస్ హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నా కాంగ్రెస్ తిరును చూసిన మహారాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్పారు అని అన్నారు.ప్రతి రాష్ట్రంలో ఉచిత హామీలతో కాంగ్రెస్ ప్రజల మోసం చేసేందుకు ప్రయత్నం చేస్తున్న తీరును మహారాష్ట్ర ప్రజలు తిరస్కరించారని అన్నారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వంలో దేశం బలంగా ఉండాలని ప్రజలందరూ కోరుకుంటున్నారని స్పష్టంచేశారు. మహాయుతి కూటమికి మరియు బిజెపి పార్టీకి ఓట్లేసి గెలిపించిన మహారాష్ట్ర ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.రాబోవు కాలంలో తెలంగాణలో కూడా కాంగ్రెస్ చెప్పిన హామీలు అమలుకు నోచుకోవడం కష్టమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కో కన్వీనర్ కోటకొండ రాము, బిజెపి మండలాధ్యక్షులు సిబి వెంకటేష్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బద్రి, గంగిరెడ్డి, సంపల్లి శ్రీనివాస్,రమేష్, భాస్కర్,పాలెం ప్రశాంత్,ప్రశాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిర్వహణపై విద్యార్థులకు అవగాహన



**కృష్ణ మేజర్ న్యూస్ :** మండలంలోని కున్సి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భారత ప్రజాస్వామ్య వ్యవస్థ, ఎన్నికల నిర్వహణపై విద్యార్థులకు పాఠశాల బృందం శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల సోషల్ ఉపాధ్యాయులు నర్సింహులు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే ఎన్నికల వ్యవస్థ,విధానం పట్ల విద్యార్థులకు అవగాహన ఏర్పడుతుందని పేర్కొన్నారు. వాస్తవ ఎన్నికలను తలపించే విధంగా పాఠశాల్లో మాదిరి ఎన్నికలు నిర్వహిస్తూ శనివారం నోటిఫికేషన్ విడుదల చేయడం జరిగిందన్నారు. ఆనంతరం ఎన్నికల ద్వారా నోటిఫికేషన్, నామినేషన్లు వేయడం, నామినేషన్ విత్ డ్రా, గుర్తుల కేటాయింపు, నాయకులు ప్రచారం, మోడల్ బ్యాలెట్ పత్రాల ద్వారా ఓటు వేయడం, ఓట్ల లెక్కింపు , లీడర్ నియామకమైన పలు ప్రక్రియలు పూర్తిగా విద్యార్థులు వివరించారు. విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, ప్రజాస్వామ్యంపై అవగాహన కలిగి ఉంటారని రాజ్యాంగ దినోత్సవం రోజున మాదిరి ఎన్నికల్లో గెలుపొందిన లీడర్ కు ప్రమాణస్వీకారం చేయనున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంతోషి, ఉపాధ్యాయులు పి. నరేందర్, రమేష్, నర్సింహులు, ఖాసిం ఆలీ, నాగేష్, సౌమ్య, ఉష ,భారతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## తీగలపల్లిలో ట్రైని సివిల్ సర్వీస్ అధికారులు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని తీగలపల్లి గ్రామపంచాయతీకి నిన్న శనివారం దేశ సివిల్ సర్వీస్ అధికారులు శిక్షణలో భాగంగా వచ్చారు.వీరు వారం రోజులపాటు తీగలపల్లి గ్రామంలో క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ,గ్రామ ప్రజల జీవన స్థితిగతులను అధ్యయనం చేయనున్నారు.వీరికి గ్రామ ప్రజలు ఘనంగా స్వాగతం పలికారు.ఈకార్యక్రమంలో నవాబుపేట్ తహసిల్దార్ శ్రీనివాస్,ఎంపీడీవో జయరాం నాయక్,పంచాయతీ కార్యదర్శి నరేందర్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నేతికొప్పుల ఆశన్న,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సూర్య కథనానికి స్పందన

# ప్లాట్ల రాళ్ల తొలగింపు

### - మళ్లీ పాతితే క్రిమినల్ కేసులు నమోదు చేస్తాం

### - మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని కుర్మిద్ద రోడ్డులో గల సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ సమీపంలో ఉన్న సర్వే నెంబర్ 746/ఈ/1 లో బిఆర్ఎస్ నేత, కౌన్సిలర్ భర్త నాలుగు ఎకరాల్లో ఏర్పాటు చేసిన అక్రమ వెంచర్ పై శుక్రవారం అనుమతులు తీసుకోమ్, అక్రమ వెంచర్ల ను ఏర్పాటు చేస్తాం, అనే కథనం సూర్య దినపత్రికలో శుక్రవారం ప్రచురణ కావడంతో స్పందించిన మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ శనివారం మున్సిపల్ సిబ్బందితో కలిసి వెంచర్‌ను సందర్శించి జెసిబి సహాయంతో పాతిన ప్లాట్ల రాళ్ళను తొలగించారు, ఈ సందర్భంగా కమిషనర్ మహమ్మద్ షేక్ మాట్లాడుతూ అనుమతులు లేని వెంచర్లలో తొలగించిన ప్లాట్ల రాళ్ళను మళ్లీ పాతితే మున్సిపల్ చట్ట ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు, అనుమతులు లేని వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేసి ప్రజలు మోసపోవద్దన్నారు, కల్వకుర్తి మున్సిపల్ పరిధిలో అనుమతులు లేకుండా వెంచర్లు ఏర్పాటు చేస్తే ఉపేక్షించేది లేదని చర్యలు తప్పవని కమిషనర్ మహమ్మద్ షేక్ పేర్కొన్నారు, ఆయన వెంట మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# దివ్యాంగులకు సేవలందించిన వారికి అవార్డులకు దరఖాస్తులు

### - జిల్లా సంక్షేమ శాఖ అధికారి జరీనా బేగం

**పాలమూరు మేజర్ న్యూస్:** దివ్యాంగులకు విశిష్ట సేవలు అందించిన వ్యక్తులు, సంస్థలకు రాష్ట్రస్థాయిలో అవార్డు ఇవ్వనున్నారని ఆసక్తి కలిగిన దివ్యాంగులకు సేవలందించిన వారు కలెక్టరేట్ కార్యాలయం సముదాయంలో జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఆశాఖ అధికారిని జరీనా బేగం గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా రాష్ట్ర దివ్యాంగుల వృద్ధుల సంక్షేమ శాఖ డైరెక్టర్ నుండి దరఖాస్తులు కోరుతున్నట్టు తెలిపారు. ఈనెల 29 సాయంత్రం 5 గంటల లోపు దరఖాస్తు చేసుకోవాలని ఇతర వివరాలకు www.wdsc.telangana.gov.in 2024 వెబ్సైట్లోచూడవచ్చని తెలిపారు.

# వరి కొనుగోలు కేంద్రాల్లో దాన్యం శుభ్రం చేసుకున్నందుకు ఫ్యాన్లు ఏర్పాటు చేయాలి

### - జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి



**పెద్దమందడి మేజర్ న్యూస్ :** ప్రతి వరి కొనుగోలు కేంద్రంలో ధాన్యం శుభ్రం చేసుకోడానికి ఫ్యాన్ లు ఉండాలని, నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం పెద్దమందడి మండలం మణిగిల్ల గ్రామంలో ఐ.కె.పి ద్వారా ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని సందర్శించారు.కోనుగోలు కేంద్రంలో రైతులకు కల్పించిన వసతులు పరిశీలించి రైతులతో మాట్లాడారు. కొనుగోలు కేంద్రంలో 40 కిలోలకు ఒక అర కిలో అదనంగా తూకం చేసి వరి బస్తాలు మిల్లులకు పంపిస్తే అక్కడ తూకం తక్కువ చేసి చూపుతున్నారని కలక్టర్ దృష్టికి తెచ్చారు. స్పందించిన కలక్టర్ లారి వెంట ఒక రైతును మిల్లుకు పంపించాలని రైతు సమక్షంలో తూకం చూసుకోవాలని సూచించారు. కారణం లేకుండా తూకం తక్కువ చూపడానికి వీలు లేదని ఆదేశించారు.డి.పి.యం అరుణ, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, రైతులు కలక్టర్ వెంట ఉన్నారు.

# బాదేపల్లి మార్కెట్ కమిటీ స్థాయిని పెంచండి

### - స్పెషల్ గ్రేడ్ నుంచి సెలక్షన్ గ్రేడ్‌గా చేయండి - సిబ్బంది సౌకర్యాలు మెరుగు పరచండి

### - తుమ్మలకు ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వినతి



**జడ్చర్ల, మేజర్ న్యూస్** బాదేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ స్థాయిని స్పెషల్ గ్రేడ్ నుంచి సెలక్షన్ గ్రేడ్ కు పెంచాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి కోరారు. మార్కెట్ కమిటీ స్థాయిని పెంచడం తో పాటుగా అందుకు తదనుగుణంగా సిబ్బంది, సౌకర్యాలను కూడా పెంచాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు ఒక వినతి పత్రాన్ని శనివారం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కు సమర్పించారు. మహబూబ్ నగర్ జిల్లా లోని బాదేపల్లి వ్యవసాయ మార్కెట్ ఎంతో చరిత్ర కలిగిన పాత మార్కెట్ యార్డ్ అని చెప్పారు. తెలంగాణ రాష్ట్రం లో ప్రసిద్ధి చెందిన ఐదు వ్యవసాయ మార్కెట్లలో ఇది కూడా ఒకటి అన్నారు. ఈ మార్కెట్‌లో వ్యవసాయ ఉత్పత్తుల కు పలికే ధరలను రేడియో, టీవీ లలో ప్రసారం చేస్తారని, ఇక్కడ పలికే ధరలను బట్టి ఇతర మార్కెట్ లలో ధరలను నిర్ణయించడం జరుగుతుందని తెలిపారు. నానాటికీ అభివృద్ధి చెందుతున్న ఈ మార్కెట్ లో వరి ధాన్యం, వేరుశెనగ, కందులు, మొక్క జొన్న, రాగులు, ఆముదాలు, పొద్దు తిరుగుడు తదితర వ్యవసాయ ఉత్పత్తుల అమ్మకాలు జోరుగా సాగుతాయని, పత్తి అమ్మకాల్లో కూడా బాదేపల్లి మార్కెట్ తనదైన ప్రత్యేకతను చాటుకుంటోందని చెప్పారు. ఈ మార్కెట్ కు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగానే కాకుండా పొరుగు రాష్ట్రాల నుంచి కూడా వ్యాపారులు రైతులు పెద్ద సంఖ్యలో వస్తారని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వ ఖజానాకు కూడా బాదేపల్లి మార్కెట్ కమిటీ ద్వారా చెప్పుకోదగ్గ స్థాయిలో ఆదాయం వస్తోందని అనిరుధ్ రెడ్డి చెప్పారు. ప్రస్తుతం స్పెషల్ గ్రేడ్ లో ఉన్న ఈ మార్కెట్ లో ఉన్న సిబ్బంది సౌకర్యాలు మార్కెట్ అవసరాలకు సరిపోవడం లేదని అభిప్రాయపడ్డారు. అందుకే వీలైనంత త్వరగా బాదేపల్లి మార్కెట్ కమిటీ స్థాయిని పెంచి తదనుగుణంగా సిబ్బంది సౌకర్యాలు పెంచడానికి చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల ను అనిరుధ్ రెడ్డి కోరారు.

# రైతులను దగా చేస్తున్న రేవంత్ సర్కార్ : మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** అమలు కాని హామీలతో రైతులను దగా చేస్తున్నది రేవంత్ సర్కారే అని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ విమర్శించారు. శనివారం కల్వకుర్తి పట్టణంలోని మార్కెట్ యార్డులో వరి కొనుగోలు కేంద్రాలను సందర్శించారు, ఈ సందర్భంగా రైతులతో కలిసి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ గత తొమ్మిది నర ఏళ్ల బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ రాష్ట్రం భారతదేశంలోనే మొదటి స్థానంలో నిలిచిందన్నారు, దేశంలో ఎక్కడా లేని సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ అమలు చేసి అండగా నిలిచారన్నారు, గత ప్రభుత్వం రైతులను రాజు చేయడమే లక్ష్యంగా పనిచేసినదన్నారు, వ్యవసాయం అంటే దండగ అన్నదాన్ని కేసీఆర్ పండగ చేశారని గుర్తు చేశారు, కాంగ్రెస్ పాలనలో రైతన్నలు గోసపడుతున్నారని పండించిన పంటలను ఎక్కడ అమ్మలో తెలియక దళారుల చేతుల్లో మోసపోతున్నారన్నారు, తుతు మంత్రంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతులకు అనేక షరతులు పెడుతున్నారని పేర్కొన్నారు, ప్రాజెక్టులు పూర్తి చేసి కోటి ఎకరాల మా గాని చేయడమే కెసిఆర్ లక్ష్యమని కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా కృషి చేయాలని హితవు పలికారు, రైతు పండించిన ప్రతి గింజలు ప్రభుత్వమే కొనుగోలు చేసి మద్దతు ధరతో పాటు బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు, కాంగ్రెస్ పాలనలో రైతుబంధుపై నీళ్లు చల్లారని తనదైన శైలిలో విరుచుకుపడ్డారు, రుణమాఫీ అసంపూర్తిగా చేసి అందరికీ రుణమాఫీ అయ్యిందని గొప్పలు చెప్పుకోవడం సిగ్గుచేటు అన్నారు, సమన్వయం లేని రేవంతు సర్కార్ కు ఎవరు ఏం మాట్లాడుతారో తెలియని స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు, ప్రజలను మభ్యపెట్టడం మాని ఇచ్చిన ఆరు గ్యారెంటీ లను పూర్తిస్థాయిలో అమలు చేయాలని పేర్కొన్నారు, ఆయన వెంట మున్సిపల్ చైర్మన్ సత్యం, నాయకులు సూర్య ప్రకాష్ రావు, గోవర్ధన్, మనోహర్ రెడ్డి, శ్రీధర్, డొక్కలింగం, వట్టపు కిషోర్, నక్క ప్రదీప్, మార్కెట్ కార్యదర్శి భగవంతు, రైతులు పాండు యాదవ్ తదితరులు ఉన్నారు.

# విద్యార్థుల భోజనం పట్ల అప్రమత్తంగా ఉండాలి : జిల్లా కలెక్టర్ సిక్త పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** విద్యార్థులకు సూచి శుభ్రమైన భోజనం అందించేలా చర్యలు తీసుకోవాలని హాస్టల్ నిర్వాహకులను జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.మాగనూరు ఘటనతో అప్రమత్తమైన కలెక్టర్ శనివారం ఉదయం 6.50ని.లకు నారాయణపేట జిల్లా కేంద్రంలోని మైనారిటీ రెసిడెన్షియల్ బాయ్స్ జూనియర్ కళాశాలను, బి.సి. కాలేజీ బాయ్స్ హాస్టల్, బీసీ గర్ల్స్ హాస్టల్స్‌ను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనకి చేశారు. ఈ సందర్భంగా కిచెన్ స్టోర్ లోని ఆహార పదార్థాలను, సామాగ్రిని స్టార్ట్ రిజిస్టర్ను, ఫుడ్ క్వాలిటీ రిజిస్టర్ను, స్టూడెంట్ అటెండెన్స్ రిజిస్టర్ను తనిఖీ చేశారు. అలాగే కిచెన్ రూమ్, డైనింగ్ హాల్, డార్మెటరీ,దుప్పట్లు,డ్రెస్ లను,క్లాస్ రూమ్స్, టాయిలెట్స్, స్టాఫ్ రిజిస్టర్లను పరిసరాలను పరిశీలించారు. అల్పాహార సమయంలో విద్యార్థులతో పాటు కూర్చొని అల్పాహారాన్ని భుజించారు ఫుడ్ కమిటీ విద్యార్థులతో ఆహార నాణ్యత గురించి అడిగి తెలుసుకున్నారు. ఇదే విధంగా ఆహార నాణ్యత కొనసాగించాలని ప్రిన్సిపాల్ జగదీశ్వర్,డిప్యూటీ వార్డెన్ ఇంతియాజ్ లకు కలెక్టర్ ఆదేశించారు. బీసీ హాస్టల్ లో బియ్యం తనిఖీ చేసి వంటలు పరిశీలించారు.ఈ కార్యక్ర మంలో కలెక్టర్ తో పాటు మైనారిటీ అధికారి ఎం. ఎ.రషీద్, ఈ డి ఎస్ సి కార్పొరేషన్ ఖలీల్, తహసీల్దార్ అమరేంద్ర కృష్ణ,వార్డెన్ మాసూద్ మొదలైన అధికారులు పాల్గొన్నారు.

# వసతి గృహాలను పరిశీలించిన అదనపు కలెక్టర్ బెన్ షాలం





**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలోని వసతి గృహాలను శనివారం జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బెన్ షాలం ఆకస్మికంగా తనిఖీ చేశారు. యల్లమ్మకుంటలోని బీసీ బాలుర వసతి యస్.సి బాలికల వసతి గృహాల పాఠశాలను అదనపు కలెక్టర్ సందర్శించి అల్పాహారం, మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. ఆయా వసతి గృహాల పరిసరాలను, వంట గదులను, మెనూ, బియ్యాన్ని, నిత్యావసర సరుకుల నాణ్యతను ఆయన పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యతతో కూడిన పౌష్టికరమైన ఆహారాన్ని అందించాలని అధికారులను ఆదేశించారు. ఆహారం లో నాణ్యత లోపిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తరగతి గదులకు వెళ్లి విద్యార్థుల స్టడీని పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ , రెవిన్యూ, విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

**విలేకరులు కావలెను**

సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు

మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్

గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల, వడ్డేపల్లి, మానోపాడు

నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, ఊట్కూర్, గుండుమాల్

ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.

సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.

ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు

8008622757